



వేదికపై సీఎం చంద్రబాబు, కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యేలు రామాంజనేయులు, మాధవి, నసీర్, కార్పొరేషన్ చైర్మన్లు ఉండవల్లి శ్రీదేవి, పిల్లి మాణిక్యరావు, దేగల ప్రభాకర్ తదితరులు


మంగళాద్రిలో ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన శ్రీదేవి, భూదేవీ సమేత శ్రీ నృసింహస్వామి


మంగళగిరిలో శంఖుతీర్థం స్వీకరిస్తున్న డీజీపీ ద్వారకా తిరుమలరావు

భక్తిశ్రద్ధలతో ముక్కోటి

● నేత్రపర్వంగా... నృసింహుని ఉత్తర ద్వార దర్శనం

మంగళగిరి సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలోని దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. ముక్కోటి దేవతలు ఒక్కచోట చేరిన వేళ, వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా ఆ విష్ణుమూర్తి దర్శనమిచ్చి భక్తకోటిని తరింపజేశారు. మంగళాద్రి శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి ఉత్తరద్వార దర్శనం శుక్రవారం అత్యంత రమణీయంగా సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనంపై శ్రీదేవీ, భూదేవీ సమేతుడైన శ్రీ లక్ష్మీనృసింహుడు భక్తుల జయజయ ధ్వానాల నడుమ సరిగ్గా నాలుగు గంటల ప్రాంతంలో ఉత్తర ద్వారంలోకి ప్రవేశించారు. అక్కడి నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రీ స్వామివారి దివ్యతేజోరూపాన్ని భక్తులు దర్శించుకున్నారు. ఓ పక్క నృసింహుని ఉత్తర ద్వార దర్శనం నేత్రపర్వంగా సాగుతుండగా... శతాబ్దాల సంప్రదాయాన్ని అనుసరించి ఓంకారనాద జనితమైన బంగారు దక్షిణావృత శంకుచే భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. శంఖు తీర్థం స్వీకరించేందుకు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చారు. రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు, శైవక్షేత్రం పీఠాధిపతి శ్రీ శివస్వామి, పలువురు న్యాయాధికారులు ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకుని, శంకుతీర్థం స్వీకరించారు. దేవాదాయ శాఖ ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్, డీసీ లీలాకుమార్, ఆలయ ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డి ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైకుంఠపురానికి పోటెత్తిన భక్తులు

తెనాలిలోని వైకుంఠపురం శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వారంలో స్వామి అమ్మవార్లను అలంకరించి వేకువ జాము 4.30 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఆలయానికి వచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు.


తెనాలి వైకుంఠపురంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న మంత్రి మనోహర్


గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు


నరెడ్కో షోలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

బిల్డ్ ఏపీతో ముందుకు

● నిర్మాణరంగాన్ని నిలబెట్టేందుకు చర్యలు
● రియల్ ఎస్టేట్ బాగున్న చోటే సంపద సృష్టి
● నరెడ్కో ప్రాపర్టీ షోలో సీఎం చంద్రబాబునాయుడు
● గుంటూరులో రియల్ సందడి.. 12వ ప్రాపర్టీ షో ప్రారంభం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, పక్కన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేలు నసీర్, రామాంజనేయులు, బిల్డర్స్

గుంటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): 'బిల్డ్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. బ్రాండ్ ఏపీ ఇమేజ్‌తో ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి. వ్యవసాయం లాభసాటి కావాలి. పర్యాటకం ఊపందుకోవాలి. సంపద పెరగాలి. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. ఐదేళ్ల విధ్వంస పాలనలో పడకేసిన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాలన్న ధ్యేయంతో ఉన్నాం. అందుకే నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభ కార్యక్రమానికి వచ్చాను..' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. శుక్రవారం గుంటూరు స్తంభాలగురువులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నేషనల్ రియల్ ఎస్టేట్ కౌన్సిల్(నరెడ్కో), క్యాపిటల్ జోన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12వ ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు మంత్రి నారాయణతో కలిసి ప్రారంభించారు. తొలుత స్టాల్స్‌ను పరిశీలించి నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. 'గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎటు చూసినా విధ్వంసం.. రాష్ట్రమంతా అంధకారమే. ఏడు నెలల క్రితం వరకూ నిర్వీర్యమైన రాష్ట్రాన్ని చూశాం. నిర్మాణరంగమైతే ఐదేళ్లు అడ్రస్ లేకుండా పోయింది. కూల్చివేతలతో భయభ్రాంతులకు గురిచేయడంతో ఈ రంగం పూర్తిగా దెబ్బతింది. రాష్ట్రంలో నిర్మాణ రంగానికి మళ్లీ ఊపు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాణం రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చేవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. నిర్మాణ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చాం. యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కారిస్తాం..' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.


ప్రసంగిస్తున్న మంత్రి నారాయణ

గతాన్ని మర్చిపోయి.. పరుగెత్తాలి

నిర్మాణ రంగంలో మన రాష్ట్రాన్ని మించిన పాలసీ ఉండదని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఇప్పటికే వీలైనన్ని నిబంధనలు సరళతరం చేశామన్నారు. ఇప్పటిదాకా నిదానించిన నిర్మాణరంగాన్ని నిలబెడుతున్నామన్నారు. గతాన్ని మర్చిపోవాలని, నడవాలి.. పరుగెత్తాలని సూచించారు. నిర్మాణ రంగంలోనూ వచ్చిన నూతన ఆవిష్కరణలను ఉపయోగించుకుంటే రూ.500 సంపాదించేవాళ్లు రూ.1,500 సంపాదించవచ్చన్నారు. గత ఐదేళ్లు ఇసుక లభించక భవన నిర్మాణ రంగం కార్మికులకు సరైన ఉపాధి ఉండేది కాదని కూటమి ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. నాగరిక సమాజంలో నిర్మాణం అనేది నిత్యం జరుగుతూనే ఉంటుందన్నారు.

రూ.50 వేల కోట్లతో అమరావతి పనులు

అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తామని సీఎం చెప్పారు. దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదన్నారు. కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని చెప్పారు. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కిలోమీటర్ల మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశామన్నారు. అది పూర్తయితే గుంటూరు-అమరావతి కలిసిపోతుందన్నారు. ఐటీని అందిపుచ్చుకుని విదేశాలకు వెళ్లిన వారిలో గుంటూరువాసులు ఎక్కువన్నారు. ఇతర దేశాల్లో మాదిరి రాష్ట్రంలోనూ స్వచ్ఛమైన వాతావరణాన్ని సృష్టిస్తామని తెలిపారు. గుంటూరులో ఏర్పాటు చేసిన వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ బ్రహ్మాండంగా పని చేస్తోందన్నారు.


సభకు హాజరైన బిల్డర్స్

అనుమతులు ఇక సరళతరం : మంత్రి నారాయణ

నేషనల్ బిల్డింగ్ కోడ్ సలహాలు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మోడల్ బిల్డింగ్ బైలాస్‌కు అనుగుణంగా నిర్మాణ రంగంలో అనుమతుల నిబంధనలు సరళతరం చేస్తూ శుక్రవారం పురపాలక శాఖ జీవో జారీ చేసిందని మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందాలన్నారు. ఈ క్రమంలో ఈ రంగంలోని వారికి ఇబ్బంది లేకుండా చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సూచించారన్నారు.

రాక్షస పాలనలో ఐదేళ్లు : గద్దె తిరుపతిరావు

గత ఐదేళ్లు రాష్ట్రంలో రాక్షస పాలనలో ఉన్నామని ప్రాపర్టీ షో కమిటీ చైర్మన్ గద్దె తిరుపతిరావు తెలిపారు. నిర్మాణ, స్థిరాస్తి రంగాల్లో ఉన్న వారు అప్పులు పాలయ్యారని, చాలామంది రాష్ట్రం విడిచి వెళ్లిపోయారన్నారు. అమరావతి ఉద్యమం ధర్మబద్ధమైనదని అందరూ విశ్వసించినందునే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. తణుకు టీడీఆర్ బాండ్ల విషయంలో 700 మందికి పైగా బిల్డర్లు నష్టపోయారని, వారికి న్యాయం చేయాలన్నారు.

నాణ్యమైన కార్మికులు దొరకడం లేదు: హరిబాబు

రాష్ట్రంలో నాణ్యమైన కార్మికులు లభించక ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకోవాల్సి వస్తుందని నరెడ్కో చైర్మన్ హరిబాబు తెలిపారు. వారు వాళ్ల రాష్ట్రాల్లో ఖర్చంతా పెడుతున్నారని, అదే స్కిల్ డెవలప్‌మెంట్ ఇక్కడి కార్మికులకు ఇస్తే వారి ఆదాయం మూడు రెట్లు పెరగడంతో పాటు జీడీపీలో వృద్ధి సాధిస్తామన్నారు. ప్రభుత్వం భూమిని ఇస్తే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. జూలైలో మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో ఒక సమ్మిట్ నిర్వహిస్తామన్నారు.

ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం..

నరెడ్కో ప్రోపర్టీ షో ప్రారంభోత్సవానికి గుంటూరు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవి, నసీర్‌అహ్మద్, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయరు సజీలా, నరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు చక్రధర్, ప్రతినిధులు చుక్కపల్లి రమేష్, ఎస్ఎల్‌వీ రాజు, హీరానందని, మామిడి సీతారామయ్య, నాగవంశీ, శ్రీనాథ్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి రద్దీ


రద్దీగా ఉన్న గుంటూరు ఆర్టీసీ బస్టాండ్

8 ఆన్‌లైన్‌లో పందెం కోళ్లు

గోకులం గగ్గోలు

● బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం
● షెడ్ల నిర్మాణంపై అధికారుల హడావుడి
● చెల్లింపులు జరగక లబ్ధిదారులకు ఆర్థిక వెతలు
● ప్రారంభోత్సావాలు సరే.. నగదు ఇవ్వాలంటున్న పాడి రైతులు
● పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో రూ.6 కోట్ల బిల్లుల పెండింగ్
● వైసీపీ ప్రభుత్వం మంజూరు చేయని రూ.50 కోట్ల బిల్లుల కోసం ఎదురుచూపులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పాడి పోషకులను ప్రోత్సహించేందుకు గత టీడీపీ ప్రభుత్వం ప్రత్యేకంగా పథకాలను ప్రవేశపెట్టింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటిని కొనసాగిస్తూ నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పెద్దఎత్తున మినీ గోకులం నిర్మాణాలను ఉపాధి హామీ నిధులతో అనుసంధానం చేస్తూ మంజూరు చేసింది. దీంతో మూడు జిల్లాల్లో పాడి రైతులు 1846 మినీ గోకులం షెడ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చారు. పాడి రైతుల చేత హడావుడిగా షెడ్ల పనులను ప్రారంభించారు. నిధుల కొరత లేదని, త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఉపాధి సిబ్బంది పాడి రైతులు వెంటపడ్డారు. దీంతో లబ్ధిదారులు అప్పులు చేసి మరీ షెడ్లను నిర్మించుకున్నారు. తీరా బిల్లుల చెల్లింపులు చేయాల్సి వచ్చే సరికి తొలుత వెంట పడిన అధికారులు ఇప్పుడు చేతులెత్తేశారు. బిల్లులు మంజూరు కాక లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్లులు చెల్లింపుల విషయంలో అదిగో ఇదిగో అంటూ ఉపాధి సిబ్బంది కాలయాపన చేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. పల్నాడు జిల్లాలో 708, బాపట్ల జిల్లాలో 765, గుంటూరు జిల్లాలో 373 షెడ్ల నిర్మాణాలు చేపట్టారు. పల్నాడు జిల్లాలో సుమారు 250 పూర్తయినట్లు డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి తెలిపారు. బాపట్ల జిల్లాలో 185, గుంటూరు జిల్లాలో 170 వరకు పూర్తి చేసినట్లు సమాచారం.

నాటి పరిస్థితులు పునరావృతం..

నిర్మాణాలు పూర్తి అయిన గోకులం షెడ్లను ప్రారంభించేందుకు డ్వామా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యేల చేత వీటిని ప్రారంభిస్తున్నారు. ప్రారంభోత్సావాలు సరే తమ బిల్లుల మాటేమిటని లబ్ధిదారులు అధికారులను నిలదీస్తున్నా వారి నుంచి సరైన సమాధానం ఉండ టం లేదు. 2018 - 2019 నాటి పరిస్థితులు పునరావృతం అవుతాయా అన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో దాదాపు రూ.6 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉన్నట్లు అంచనా. అధిక శాతం రైతులు 4

(మిగతా 8వ పేజీలో)


ఈపూరు మండలంలో పిల్లర్ల స్థాయిలో నిలిచిపోయిన గోకులం షెడ్ నిర్మాణం


ఈపూరు మండలంలో గోకులం పథకం కింద నాడు నిర్మించిన షెడ్

కోట్లు కొల్లగొట్టినా.. చర్యలేవీ..?

● జీడీసీసీబీ సీఈవోపై రాష్ట్ర సహకార శాఖ తీవ్రఆరోపణలు
● ఉద్దేశపూర్వకంగానే మోసాలను దాచారని వెల్లడి
● కొత్త సీఈవో నియామకానికి రంగం సిద్ధం

గుంటూరు సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రూ.60వేల పెన్షన్ సొమ్ముతో పంచాయతీ కార్యదర్శి పారిపోతే అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, తక్షణమే సస్పెండ్ చేశారు. మరి గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (జీడీసీసీబీ)లో కొన్ని వందల కోట్లు దారి మళ్లించిన వారిని ఏమి చేశారో తెలుసా?! కేసు పెట్టలేదు.. సస్పెండ్ చేయలేదు.. చిన్న క్రమశిక్షణ చర్య కూడా తీసుకోలేదు. పైగా ఆ ఉద్యోగి చిన్న ఉద్యోగంలో ఉంటే ప్రమోషన్ ఇచ్చి మరింత పెద్ద పోస్టులో కూర్చోబెట్టారు. అదనంగా జీతభత్యాలు పెంచేశారు. ఇదంతా ఎలా సాధ్యం అయ్యింది అంటే జీడీసీసీబీలో ఉన్న సీఈవో ఎవరు ఏమి చేసినా చూస్తూ కూర్చోవడంతో అక్రమార్కులు దినదిన ప్రవర్ధమానంగా విలసిల్లారు. బ్యాంకు లో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంలో సీఈఓలు పూర్తిగా విఫలం అయినట్లు సాక్షాత్తూ రాష్ట్ర సహకార శాఖ ప్రకటించింది. మోసాలను దాచటంలో

(మిగతా 8వ పేజీలో)

నరేంద్ర లేఖతో కదిలిన డొంక..

గత ఐదేళ్ల కాలంలో డీసీసీబీలో ఇబ్బడిముబ్బడిగా జరిగిన అక్రమాల డొంక పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర లేఖతో కదిలింది. ఇక్క డ జరిగిన అక్రమాలపై ఆయన శాసనసభలో మా ట్లాడటంతో పాటు, ప్రభుత్వానికి ప్రత్యేకంగా లేఖ రా శారు. దానిపై సీరియస్‌గా స్పందించిన ప్రభుత్వం విచా రణకు ఆదేశించింది. నరేంద్ర లేఖ ఆధారంగానే ఉమ్మ డి జిల్లాలోని ముగ్గురు కలెక్టర్‌లకు వారి పరిధిలోని డీసీసీ బ్యాంకులలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని లేఖలు రాయటం జరిగింది. అక్కడ కలెక్టర్‌లు చర్యలు చేపట్టే లోపే ప్రభుత్వం సెక్షన్ 51 కింద సమగ్ర విచారణకు ఆదేశించింది.

కొండలా పెరిగిన మొండి బకాయిలు..

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని 42 డీసీసీబీ శాఖల్లో కొండలా పెరిగిపోయిన మొండి బాకీలు బ్యాంకు ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చాయి. ఆడిట్ నివేదిక ప్రకారం గుంటూరు జిల్లాలో రూ.225కోట్లు, పల్నాడు జిల్లాలో రూ.151కోట్ల మొండి బకాయిలు ఉన్నాయి. బాపట్ల జిల్లాలో ఎంత ఉన్నాయనేది లెక్క తేలటం లేదు. అసలు ఈ బకాయిలు ఎవరివి అన్న విషయాన్ని ఇన్నాళ్లు చాలా గోప్యంగా ఉంచుతూ వచ్చారు. సమగ్ర విచారణ తర్వాత వాటి సంగతి తేలే అవకాశం ఉంది.



సీసీఐ కేంద్రాల్లో క్వింటాకు రూ. 30 వసూలు

● రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్‌కు ఫిర్యాదు

గుంటూరు సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో క్వింటా పత్తికి మార్కెటింగ్ సిబ్బంది రూ.30 వసూలు చేస్తున్నారని తెలుగు స్టేట్స్ కామన్ మ్యాన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీతను శుక్రవారం కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మార్కెటింగ్‌శాఖకు చెందిన కింది స్థాయి సిబ్బంది రైతుల వద్ద నుంచి ఈ సొమ్మును వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అడిగినంత ఇవ్వని పక్షంలో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. సుమారు రూ. 90 లక్షల వరకు వసూలు చేసినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. ఇందులో అన్ని స్థాయిల అధికారుల పాత్ర ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులతో పాటు, విచారణ సంస్థలకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. ఇవికాక మధ్యవర్తులుగా ఉన్న వ్యక్తులు రైతుల వద్ద నుంచి క్వింటాకు రూ. 100 నుంచి రూ.200 వరకు తీసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. ఈ-క్రాప్ బుకింగ్, ఇతర డాక్యుమెంట్‌ల పేరుతో ఈ వ్యవహారం జరుగుతుందని గౌరు వెంకటేశ్వరరావు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అద్దె మొండి బకాయిలపై జడ్పీ అధికారుల దృష్టి



వినుకొండ పంచాయతీరాజ్ అతిథి గృహంను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈవో కృష్ణ

గుంటూరు సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో పేరుకు పోయిన అద్దె మొండి బకాయిల వసూలుపై జిల్లా పరిషత్ అధికారులు దృష్టి సారించారు. అందులో భాగంగా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ శుక్రవారం పల్నాడు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. తొలుత వినుకొండ వెళ్లిన ఆయన అక్కడ ఉన్న జిల్లా పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్, అతిథి గృహంను పరిశీలించారు. అక్కడ రూ.2 లక్షల 93 వేల అద్దె బకాయిలను వెంటనే వసూలు చేయించారు. అనంతరం నరసరావుపేటలో ఉన్న జిల్లా పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఎన్నో నెలలుగా పెండింగ్ లో ఉన్న బకాయిలపై సమీక్ష నిర్వహించారు. రావాల్సిన మొత్తం బకాయిలో రూ. 4.43 లక్షలు అప్పటికప్పుడు వసూలు చేయించారు. మిగిలిన మొత్తం త్వరలో జమ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 38.37 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా రెండు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుందన్నారు.

మధ్యవర్తిత్వంతో కక్షిదారులకు ప్రయోజనం

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి

● న్యాయమూర్తులకు ముగిసిన శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి

గుంటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కక్షిదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయనీ, కోర్టు ఫీజు కూడా వాపస్ వస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మీడియేషన్, కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి గుంటూరు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి జిల్లా పోలీస్ కార్యాలయంలో జరుగుతున్న మధ్యవర్తిత్వంపై శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఏపీ హైకోర్టు ఎంపిక చేసిన న్యాయమూర్తులకు మధ్యవర్తిత్వంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ముగింపు కార్యక్రమానికి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి టి.లీలావతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, పీడీజే వైవీఎస్‌బీజీ పార్థసారధి మాట్లాడుతూ 40 గంటల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. మధ్యవర్తిత్వం అనేది పూర్తిగా కక్షిదారుల స్వచ్ఛంద ప్రక్రియ అన్నారు. సమస్య పరిష్కారంలో కక్షిదారులే కీలక పాత్రదారులనీ, మధ్యవర్తిత్వంలో కక్షిదారుల ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఉంటుందన్నారు. తమకు అనుకూలమైన రీతిలో కక్షిదారులు కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కోర్టు ఫీజు వాపస్ ఇస్తారని తెలిపారు. కక్షిదారులు సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకోవచ్చని తెలిపారు. రాజస్థాన్, కేరళ నుంచి శిక్షణ కోసం నియమించిన ఆచార్య అడ్వకేట్ ప్రమీలా, అడ్వకేట్ వి.పి. తంకచన్‌లను న్యాయమూర్తులు సత్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు పాల్గొన్నారు.

8వ ఆర్థిక గణనకు కేంద్రం ఆదేశాలు

● జిల్లా స్థాయి కమిటీల నియామకం

● విధివిధానాల ఖరారు

గుంటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాల వారీగా 8వ ఆర్థిక గణనకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ ఎకనామిక్ సెన్సస్ త్వరలో జరగనుంది. ఆర్థిక గణన సజావుగా జరిగేందుకు వీలుగా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీలను ప్రభుత్వం నియమించింది. కమిటీకి చైర్‌పర్సన్‌గా జిల్లా కలెక్టర్, సభ్యులుగా మున్సిపల్ కమిషనర్లు, పరిశ్రమలు, ఐ అండ్ పీఆర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఎన్ఎస్ఎస్‌వో నుంచి ఒకరు, ఐటీ నిపుణుడు, జిల్లా ఎస్పీ ఉంటారు. మెంబర్ కన్వీనర్‌గా జిల్లా ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ అధికారి వ్యవహరిస్తారు.

దేశ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొనేందుకు..

దేశ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొనేందుకు ఈ ఆర్థిక గణనని కేంద్ర ప్రభుత్వం చేపడుతుంది. ఎకనామిక్స్ సెన్సస్ సందర్భంగా ఉత్పాదకరంగంలో ఉన్న వ్యవసాయ, వ్యవసాయేతర పరిశ్రమలన్నింటిని లెక్కిస్తారు. తద్వారా పరిశ్రమలు ఎన్ని, వాటిల్లో ఎంతమంది ఉద్యోగ, ఉపాధి పొందుతున్నారు. పెట్టుబడులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, యాజమాన్యం ఎలాంటిది వంటి వివరాలన్ని సేకరిస్తారు. జీడీపీ(గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) విషయంలో సూక్ష్మ, వికేంద్రీకరణ ప్రణాళిక కోసం ఈ సమాచారం ఎంతగానో ఉపయోగపడుతుంది.

సాధ్యమైనంత త్వరగా..

తొలి ఎకనామిక్ సెన్సస్‌ని దేశంలో ప్రప్రథమంగా 1977లో నిర్వహించారు. ఆ తర్వాత 1980, 1990, 1998, 2005, 2013లో నిర్వహించి వాటి గణాంకాలను విడుదల చేశారు. చివరిసారిగా ఏడో ఆర్థిక గణన 2019లో ప్రారంభించారు. అయితే కోవిడ్ కారణంగా దాని ఫలితాలను కేంద్రం నేటికీ విడుదల చేయలేకపోయింది. అయితే ఇప్పుడు వాటి గణంకాల వలన ఎలాంటి ఉపయోగం లేకపోవడంతో 8వ ఆర్థిక గణనని ఈ సంవత్సరంలోనే చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి గురువారం మూడు (గుంటూరు, పల్నాడు, బాపట్ల) జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు వెలువడ్డాయి. సాధ్యమైనంత త్వరగా కమిటీని నియమించి ఆర్థిక గణనని వేగవంతంగా చేపట్టి ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయి కమిటీకి నివేదికలు అందజేయాలని ఆదేశించింది.

పీఎం ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(విద్య), జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతలో నైపుణ్యాల్ని పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నడుంబిగించింది. ఇందుకోసమే పీఎం ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు జిల్లా నైపుణ్యాధికారి కొండా సంజీవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న యువతీ, యువకులు https://pminternship.mca.gov.in/loginఅనే లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పది పాసైన అభ్యర్థులతో పాటు పాలిటెక్నిక్, ఐటీఐ, బీఏ, బీఎస్సీ, బీఫార్మసీ, బీబీఏ వంటి డిగ్రీలు పూర్తి చేసిన 21 నుంచి 24 సంవత్సరాలలోపు వారు అర్హులని తెలిపారు. ప్రోగ్రామ్‌కు ఎంపికైన వారికి రూ.6500 వన్ టైమ్ గ్రాంట్, భారత ప్రభుత్వం నుంచి నెలకు రూ. 4500, పరిశ్రమల ద్వారా రూ. 500 సంవత్సరం పాటు అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందిస్తారు. ఇంటర్న్‌షిప్‌లో చేరే వారికి వ్యక్తిగత బీమా సౌకర్యం ఉంది. ఇప్పటికే ఉన్న పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్షా బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల ద్వారా ఇన్సూరెన్స్ కల్పిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10 నుంచి 21 మధ్యలో పైన పేర్కొన్న లింకులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం 998853335, 8712655686 నంబర్‌లో సంప్రదించాలని నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవరావు తెలిపారు.

వాటర్ గ్రిడ్ పథకానికి టెండర్

● రూ.1200 కోట్ల వ్యయంతో పనులు

● పథకం అమలుకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కృషి

నరసరావుపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పల్నాడులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వాటర్ గ్రిడ్ పథకంను ప్రభుత్వం చేపట్టింది. రూ.1200 కోట్ల వ్యయంతో పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు పథకం నిర్మాణాకి సంబంధించిన టెండర్ ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పొక్యూర్‌మెంట్ విధానంలో టెండర్ నిర్వహిస్తున్నారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల పనులు చేపట్టకుండా పథకాన్ని అటకెక్కించారు. వాటర్ గ్రిడ్ పథకం అమలు కోసం ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు విశేషంగా కృషి చేశారు. టెండర్ ప్రక్రియ ప్రారంభం కావడంతో వాటర్ గ్రిడ్ అమలులో ముందడుగు పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు కేటాయిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులో నాగార్జున సాగర్ నుంచి నీటిని గ్రిడ్ పథకానికి వినియోగిస్తారు. ఈ నీటిని శుద్ధి చేసి పైప్ లైన్‌ల నిర్మాణంతో ఓవర్ ట్యాంక్‌ల ద్వారా గ్రామాలు, పట్టణాలకు సరఫరా చేస్తారు. ప్రస్తుతం అమలులో ఉన్న జలజీవన్ మిషన్, అమృత్ పథకాలకు వాటర్ గ్రిడ్‌ను అనుసంధానం చేస్తారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధ జలాన్ని అందించే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పథకాన్ని చేపడుతున్నారు. బోర్లు.. బావుల ద్వారా నీటిని వినియోగిస్తుండటంతో ఫ్లోరైడ్ వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. నది జలాలను అందించడం ద్వారా ఫ్లోరైడ్‌ను పూర్తిగా నిరోధించే అవకాశం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో వాటర్ గ్రిడ్ నిర్మాణం కోసం ఎంపీ జరిపిన చర్యలు సఫలమయ్యాయి. సహరించిన సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయవాదుల ఆందోళన ఉధృతం



జిల్లా కోర్టు వద్ద పోలీసుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న న్యాయవాదులు

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పొన్నూరులో న్యాయవాది బేతాళం ప్రకాశరావుపై ఎస్సై చేయి చేసుకున్న వ్యవహారం పోలీస్ వర్సెస్ అడ్వకేట్‌గా మారింది. ఇందుకు బాధ్యులైన పొన్నూరు సీఐ రవికిరణ్, ఎస్ఐ రాజ్‌కుమార్, ముగ్గురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలంటూ న్యాయవాదులు ఆందోళన కొనసాగిస్తున్నారు. వారం రోజులుగా విధులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నారు. నాలుగు రోజులుగా జిల్లా కోర్టు మెయిన్ గేటు వద్ద నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. నిరసనలో భాగంగా శుక్రవారం గుంటూరు జిల్లా కోర్టు ప్రధాన ద్వారం వద్ద న్యాయవాదులు పొన్నూరు సీఐ, ఎస్ఐల దిష్టిబొమ్మలు దహనం చేశారు. సీఐ, ఎస్ఐలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పొన్నూరు ఎస్ఐని వీఆర్‌కు పంపామని, ఆయనపై కేసు కూడా నమోదు చేశామని పోలీసు అధికారులు అంటున్నారు. సీఐ, కానిస్టేబుళ్లపై కూడా చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు ఆందోళన ఉధృతం చేస్తున్నారు. శుక్రవారం జిల్లా కోర్టు మెయిన్ గేటుకు తాళం వేసి ఎవరూ లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. రిమాండ్ ఖైదీలను కోర్టులో హాజరు పర్చేందుకు ఎస్కార్ట్‌గా వచ్చిన పోలీసులు సైతం లోపలికి వెళ్లకుండా న్యాయవాదులు గేట్లకు తాళాలు వేశారు. న్యాయవాదుల నిరసన నేపథ్యంలో విధులకు హాజరు కాలేకపోయామని ఉన్నతాధికారులకు చెప్పుకునేందుకు పోలీస్ సిబ్బంది న్యాయవాదుల నిరసనను తమ సెల్‌ఫోన్లో వీడియో తీశారు. ఈ క్రమంలో న్యాయవాదులు, పోలీసుల మధ్య వాదోపవాదాలు జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ సమయంలో జిల్లా జడ్జి పార్థసారథి అక్కడకు రావడంతో వివాదం సద్దుమణిగింది. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గౌరవిశంకర్, మాజీ అధ్యక్షుడు శాంత కుమార్, సభ్యులు యూనస్, క్రాంతి కుమార్, బార్ కౌన్సిల్ సభ్యుడు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, ఆనంద్, సౌపాటి బాబు, మధిర నాగేశ్వరరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన కొనసాగిస్తాం

బేతాళం ప్రకాశరావును కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు ఆందోళనను ఉధృతం చేస్తామని జిల్లా ఫెడరేషన్ చైర్మన్, జీబీఏ ప్రెసిడెంట్ కాసు వెంకటరెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కోర్టు వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపైనే పోలీసులు దాడులు చేస్తుంటే ఇక సామాన్య మానవుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. న్యాయవాదిపై దాడి చేసిన పొన్నూరు ఎస్ఐ, సీఐలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌ను కలిసి కోరినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఆయన ధ్వజమెత్తారు. శనివారం నుంచి సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు కోర్టులు బహిష్కరించే విధంగా పిలుపు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా కొంత మంది గిరిజన సంఘాల వారు జిల్లా ఎస్పీని కలిసి ఎస్ఐకు మద్దతు తెలుపుతూ న్యాయవాది బేతాళం ప్రకాశరావుపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది.

గుంటూరు కళాపరిషత్ నాటక సంబరాలు ప్రారంభం



నాటక ప్రదర్శనలను ప్రారంభిస్తున్న ఆలోకం పెద్దబ్బయ్య, నాయుడు గోపి

గుంటూరు(తూర్పు), జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో, గుంటూరు కళా పరిషత్ నాటక సంబరాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిలుగా గుంటూరు కళా పరిషత్ అధ్యక్షుడు వీవీ మల్లికార్జునరావు, కార్యదర్శి బి.పూర్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ యెండ్లూరి సీతారామాంజనేయులు, ప్రముఖ రంగస్థల నటుడు వేముల మోహనరావు, కళాకారుడు, రచయిత షేక్ సైదా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. అనంతరం సిటీ వాకర్స్ అసోసియేషన్, బీఎమ్ రెడ్డి దర్శకత్వం వహించిన గుంటూరు వారి చే 'స్వేచ్ఛ', శ్రీ సాయి ఆర్ట్స్ గోపరాజు విజయ్ దర్శకత్వం వహించిన కొలకలూరి వారిచే 'జనరల్ బోగీలు', కళానికేతన్ వీరన్నపాలెం వారిచే వై బుచ్చయ్య చౌదరి దర్శకత్వం వహించిన 'ఋతువులేని కాలం' నాటికలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ గౌరవ సలహాదారు ఆలోకం పెద్దబ్బయ్య, ఉపాధ్యక్షుడు నాయుడు గోపి మాట్లాడుతూ ప్రదర్శనల్లో భాగంగా శనివారం గంగోత్రి, పెదకాకాని వారిచే అష్టమ వసువు(సాంఘిక పద్య నాటకం)ను ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు.

రేపు ఉపకార వేతనాలు పంపిణీ

● 300 మంది విద్యార్థులకు రూ. 50 లక్షలు పంపిణీ



ఆహ్వాన పత్రాలు విడుదల చేస్తున్న డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య

గుంటూరు (విద్య) జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఈ నెల 12న కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు పంపిణీ చేయనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవ పున్నయ్య తెలిపారు. శుక్రవారం జేకేసీ కళాశాల రోడ్డులోని కేఎల్‌పీ స్కూల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ బసవపున్నయ్య మాట్లాడుతూ కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు అమెరికాలో స్థిరపడిన డాక్టర్ జాస్తి వెంకటేశ్వర్లు, డాక్టర్ కొల్లి రాధాకృష్ణమూర్తి, కొడాలి రాజా వీరయ్య, బొప్పన ద్వారకా ప్రసాద్, కెనడాల స్థిరపడిన డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, పుట్టగుంట వేణుగోపాలరావు, గుంటూరుకు చెందిన డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య, డాక్టర్ కృష్ణ ప్రసాద్ , డాక్టర్ యడ్లపల్లి లక్ష్మణస్వామి, పారిశ్రామికవేత్తలు కర్నాటి వెంకటేశ్వర్లు నాట్కో ఫార్మా ఆధ్వర్యంలో సొసైటీని ఏర్పాటు చేశామని వివరించారు. ఏటా క్రమం తప్పకుండా ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు వివరించారు. సొసైటీ కోశాధికారి డాక్టర్ పుట్టగుంట వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతిభ, పేదరికం ప్రాతిపదికన విద్యార్థులకు కులాలకు అతీతంగా ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బొప్పన ద్వారక ప్రసాద్, డాక్టర్ కొండబోలు కృష్ణ ప్రసాద్, వడ్లమూడి గోవర్ధనరావు, కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్ డీన్ నామినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 12న కేఎల్‌పీ స్కూల్‌లో జరిగే ఉపకార వేతనాల పంపిణీకి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, నాట్కోఫార్మా ఉపాధ్యక్షుడు నన్నపనేని సదాశివరావు తదితరులు హాజరుకానున్నారని నిర్వాహకులు వెల్లడించారు.

ఈపూరు సొసైటీలో రూ.2.20 లక్షలు చోరీ



ఎరువుల గోడౌన్‌లో పరిశీలిస్తున్న ఎస్ఐ ఉమామహేశ్వరరావు

ఈపూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఈపూరులోని సొసైటీ భవనంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. ఎరువులు, పురుగు మందులు విక్రయించిన నగదు రూ 2.20 లక్షలు చోరీకి గురైయ్యాయి. గోడౌన్‌కు ఏర్పాటు చేసిన షట్టర్ పైకి లేపి భవనంలోకి ప్రవేశించిన దుండగులు నగదు తీసుకున్నారు. అనంతరం కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌ను తీసుకు వెళ్లారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ ఎం.ఉమామహేశ్వరరావు సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు. గుంటూరు నుంచి వచ్చిన క్లూస్ టీం వేలిముద్రలు సేకరించారు. సీఈవో పోకా కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

హిమాలయ అగ్రిటెక్‌పై విజిలెన్స్‌కు ఫిర్యాదు

గుంటూరు సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నకిలీ బయో మందులతో రైతులను నట్టేట ముంచుతున్న హిమాలయ అగ్రిటెక్‌పై జీవీ రావు అనే వ్యక్తి గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. హిమాలయ అగ్రిటెక్ పేరుతో వినుకొండకు చెందిన బాలునాయక్ అనే వ్యక్తి జీ-2 అనుమతి లేకుండానే బయో ఉత్పత్తులు విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలంలోని గ్రామాల్లో ఈ వ్యక్తి విక్రయాలు జరుపుతున్నట్టు పేర్కొన్నారు. నకిలీ బయో మందులు అమ్మినందుకు ఈ వ్యక్తిపై వినుకొండలో ఇప్పటికే కేసు నమోదు అయిందని తెలిపారు. అక్కడ నుంచి వచ్చి ఇక్కడ భారీస్థాయిలో అమ్మకాలు జరుపుతున్నట్టు విజిలెన్స్ ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శుక్రవారం నాటికి 565.50 అడుగులు ఉంది. ఇది 245.34 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9567 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7937 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 30,033 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్ 50,237 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 43,595 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.15 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	119,127,137
చికెన్ విత్ స్కిన్	226.00
చికెన్ స్కిన్ లెస్	236.00

58,485 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 51,445 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 58,485 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 47,402 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	7500	14500	334	7200	15000
నెంబరు. 5	8000	14000	నెంబరు.5	8500	8500
273	9000	12000	273	8000	10200
341	7500	15200	341	10000	10000
4884	9500	9500	4884	--	--
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	7500	16000	తేజ	7500	15100
బ్యాడిగి	7500	13500	బ్యాడిగి	8500	13200
దేవనూరు డీలక్స్	8000	14000	దేవనూరు డీలక్స్	10000	10000
తెల్లకాయలు	4000	10500	తెల్లకాయలు	4000	9000

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

→ మంగళగిరి పరిసర ప్రాంతాలలో ప్రముఖ పురుగు మందుల కంపెనీ యొక్క వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్ చేయుటకు యువకులు కావలెను. అర్హత : డిగ్రీ, ఖాళీలు :10, జీతం : 15000+3000. వివరాలకు సంప్ర: 91214 69383 AJG-204353

→ విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు 10th పాస్, 40సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 94901 27118. AJG-204358

అమ్మకము

→ అమ్మకం : 50 లక్షలు విలువ చేసే జీడిపప్పు ఫ్యాక్టరీ పసుమర్రు (చిలకలూరిపేట) బైపాస్ రోడ్డులో వుంది. కొనదలచినవారు సంప్రదించండి : 9603054262. AJG-204405

→ కమర్షియల్ షాప్స్ ఫర్ సేల్. బి ఆర్ ఎస్టేట్స్, పొన్నెకల్లు, మెయిన్ రోడ్, గవర్నమెంట్ స్కూల్ దగ్గర, బైపాస్ రోడ్. ఆకర్షణీయమైన ధరలు. సంప్ర॥ 9966351999. AJG-204403

రియల్ ఎస్టేట్

→ మంగళగిరి NRI హస్పిటల్ వెనుక గ్రేటర్ కమ్యూనిటి 2,3 BHK & 4 BHK లగ్జరీ జిమ్, టాప్ ఫ్లోర్, స్విమ్మింగ్ పూల్, స్పా, సూపర్ మార్కెట్, చిల్డ్రన్ పార్క్‌తో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. సంప్రదించండి. 90520 75666, 91334 56258 AJG-204401

→ ఓపెన్ ప్లాట్స్ ఫర్ సేల్. బి ఆర్ ఎస్టేట్స్, పొన్నెకల్లు, గవర్నమెంట్ స్కూల్ దగ్గర, బైపాస్ రోడ్. ఆకర్షణీయమైన ధరలు. సంప్ర॥ 9966351999, 7032508345. AJG-204404

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

→ బంగారం కొనబడును, బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర: 83338 33368 AJB -225756

ఇల్లు అమ్మకము

→ తెనాలి తాలూకా, దుగ్గిరాల లోని, గణేష్‌పురం తిరుపతమ్మ గుడి వెనుక వైపున 3 సెంట్ల స్థలంలో నిర్మించిన 2 ఫోర్షన్ల బిల్డింగ్ (ఈస్ట్ ఫేస్) అమ్మకం. సంప్ర : 98488 21475 AJB-225753

PLOT FOR SALE

→ బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ! మీ పెట్టుబడికి ఇదే సరైన సమయం ! రాజధాని అమరావతి కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తాడికొండ క్రాస్ రోడ్స్ దగ్గర పొన్నెకల్లు నందు 40 ఎకరాల APCRDA అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు ప్రీమియర్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 95736 25599. NAM-357

FLAT FOR SALE

→ పల్లిక నివాస్. ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే గేటు దగ్గర, అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్ లగ్జరీ ఫ్లాట్స్ 42 లక్షలకే. సంప్ర॥ 9848110543, 8885566086 AJV-4433

పోయినవి

→ తోట సాంబశివరావు S/o. కోటయ్య, D.No: 21-14/1, తోటవారివీధి 2, రామలింగేశ్వరపేట, తెనాలి. Guntur Dt, A.P. నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ : 1041/1924, ఇంటి నుండి తెనాలి కొత్తపేటలోని సబ్‌రిజిస్ట్రర్ ఆఫీస్ నుండి టీటీ రోడ్‌లోని జిరాక్స్ తీయుటకు వెళుతుండగా దారిలో నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. కావున ఎవరికైనా దొరికినచో 9985934457 కు తెలుపగలరు. AJG-204264

→ దారపనేని వీరాంజనేయులు S/o. పెదపోతురాజు, యలమంద గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా, నాకు చెందిన ప్రాపర్టీ ఒరిజినల్ దస్తావేజులు నెం: 9203/2005 గలది. బైక్ పై యలమంద గ్రామం నుండి గుంటూరు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోయినవి. దొరికిన వారు పై అడ్రస్‌కు గాని Ph: 91210 13585 కి తెలుపగలరు. AJG-210135

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు

99854 03281

సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)



సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	98852 71281
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

यूनियन बैंक Union Bank of India

నరసరావుపేట బ్రాంచి (60980) డి.నెం.9-9-44 & 46, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601.ఫోన్: 9137460980 Email: ubin0560987@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తిపై)

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నరసరావుపేట బ్రాంచి (60980) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, ఋణగ్రహీత: శ్రీ షేక్ మహబూబ్ కరీముల్లా మరియు శ్రీమతి షేక్ నజీమ గార్లను బకాయి సొమ్ము రూ. 18,78,123.51 పై॥ (అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట ఇరవైమూడు రూపాయలు మరియు యాభై ఒక్క పైసలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.01-11-2024న డిమాండు నోటీసు జారీచేయడమైనది. బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.10-01-2025న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి సొమ్ము రూ. 18,78,123.51 పై॥ (అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట ఇరవైమూడు రూపాయలు మరియు యాభై ఒక్క పైసలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నరసరావుపేట బ్రాంచి (60980) వారి ఛార్జికి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

(నరసరావుపేట ఎస్ఆర్‌ఓలోని ది.16-08-2016 నాటి విక్రయ దస్తావేజు నెం.11745/2016 ప్రకారం) పల్నాడు జిల్లా, నరసరావుపేట, రామిరెడ్డిపేట, పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర, పాత వార్డు నెం.4, కొత్త వార్డు నెం.9, ప్రస్తుత వార్డు నెం.22, బ్లాక్ నెం.1/10, టి.ఎస్ నెం.759, సర్వే నెం.427/బి, 444/సి, పాత సర్వే నెం.444/ఎ, పాత డోర్ నెం.11-6-11, కొత్త డోర్ నెం.11-16-11/1 నందలి 60.08 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలము మరియు అందులో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ నివాస భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం: మునిసిపల్ రోడ్డు, దక్షిణం: షేక్ కరీం యొక్క ఇల్లు, తూర్పు: షేక్ మహ్మద్ హుస్సేన్ యొక్క ఉమ్మడి గోడ, పడమర : పూదోట ప్రకాశ్ ఉమ్మడి గోడ.

తేది:10-01-2025 స్థలం: నరసరావుపేట

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నరసరావుపేట బ్రాంచ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

అవదూత శేషాచలస్వామి ఆరాధన మహోత్సవం

మాచర్ల రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అలుగురాజుపల్లిలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా అవదూత శేషాచలస్వామి ఆరాధన మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి వెంకటేశ్వర్లు (బుజ్జి), శేషారావు, రామారావు, శ్రీనివాసరావు, కూరపాటి హనుమరాజు తదితరులు పాల్గొన్నారు.

7న సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల వేడుకలు

రెంటచింతల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల 75 సంవత్సరాల వజ్రోత్సవాలను ఫిబ్రవరి 7న తేదీన నిర్వహించనున్నట్లు కరస్పాండెంట్ ఫాదర్ పీటర్ పాపయ్య చెప్పారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులతో 6 రకాల కమిటీలను ఏర్పాటు చేసినట్లు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో హెచ్ఎం దుర్గా ప్రసాద్, పూర్వ విద్యార్థులైన తుమ్మా లూర్దురెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి, చిన్నపరెడ్డి, గంజి ఇన్నారెడ్డి పాల్గొన్నారు.

గ్రానైట్ లారీ పట్టివేత

కారంపూడి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కారంపూడిలోని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద గురువారం రాత్రి పోలీసులు గ్రానైట్ లారీని పట్టుకున్నారు. వినుకొండ వైపు నుంచి కారంపూడి వైపు వస్తుండగా పోలీసులు లారీని తనిఖీ చేయగా గ్రానైట్ లోడుతో వెళ్తున్నట్లు గుర్తించారు. సరైన పత్రాలు చూపించకపోవడంతో లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ టివి శ్రీనివాసరావు తెలిపారు.

కాలువ చివరి భూములకు సైతం సాగు నీరు అందిస్తాం

నకరికల్లు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సాగర్‌కు చిట్ట చివరన ఉన్న భూములకు సైతం సాగు నీరు అందిస్తామని గుండ్లపల్లి సాగు నీటి సంఘం అధ్యక్షుడు జినుగు వెంగళరెడ్డి అన్నారు. నకరికల్లులో శుక్రవారం సాగు నీటి సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్ పరిధిలో గల సాగునీటి సంఘ సభ్యులు, అధికారులు, ఏఈఈ ఎస్‌కే ఇబ్రహీం, రుసుం రామకృష్ణ, కంటు శ్రీను, కృష్ణారెడ్డి, ఎం.కాశీ విశ్వనాథం, పలువురు రైతులు పాల్గొన్నారు.

నకరికల్లు విద్యుత్ ఏఈగా గౌస్

నకరికల్లు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నకరికల్లు విద్యుత్ ఏఈగా షేక్ గౌస్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. వినుకొండ నుంచి బదిలీపై గౌస్ నకరికల్లుకు రాగా నకరికల్లు ఏఈగా పని చేస్తున్న బీ.నాగ సురేష్‌బాబు పదోన్నతిపై పిడుగురాళ్ళకు డిప్యూటీ ఏఈగా బదిలీ పై వెళ్ళారు.

చేపల చెరువు వేలం బాధ్యత పంచాయతీకి అప్పగింత

ముప్పాళ్ళ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తొండపి గ్రామంలో చేపల చెరువును పంచాయతీ వారే వేలం పాట నిర్వహించి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాలని కోరుతూ జిల్లా మత్స్య శాఖ అధికారులు శుక్రవారం తొండపి గ్రామంలోని సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి రమేష్‌కు ఆర్డర్ కాపీని అందజేశారు.

బీజేపీ దుర్గి మండల అధ్యక్షుడిగా మల్లయ్య



మన్నెం మల్లయ్య

దుర్గి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీ దుర్గి మండల అధ్యక్షుడిగా మన్నెం మల్లయ్య ఎన్నికయ్యారు. మండలంలోని ఓబులేశునిపల్లెలో శుక్రవారం ఈ ఎన్నిక జరిగింది. మల్లయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పోకూరి కాశీపతి, సీనియర్ నేత జక్కా సీతారామయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంస్థాగత ఎన్నికల అధికారి బత్తుల రాంబాబు, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

కోడిపందాల నిర్వాహకులపై బైండోవర్ కేసులు

దాచేపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాలలో కోడిపందాలు నిర్వహించే వ్యక్తులను గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు దాచేపల్లి ఎస్ఐ పాపారావు శుక్రవారం తెలిపారు. ఇప్పటికే ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

రోడ్డు పనులు పరిశీలించిన అధికారులు

పెదకూరపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పెదకూరపాడులో రూ 50 లక్షల వ్యయంతో నూతనంగా వేసిన సిమెంట్ రోడ్డును పంచాయతీ రాజ్ డీఈ వాణీనాథ్, మండల టీడీపీ అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, పంచాయతీ ఏఈ రమేష్‌తో కలసి రోడ్లను పరిశీలించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి పాల కేంద్రం వరకు రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు అందజేత

మాచర్లటౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘ పరిధిలోని పారిశుధ్య కార్మికులు 35 మందికి శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్మన్ పోలూరి నరసింహారావు కొబ్బరినూనె, సబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, కౌన్సిలర్ గట్ల కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఘర్షణలో పలువురికి గాయాలు

సత్తెనపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ళ గ్రామంలో శుక్రవారం సాయంత్రం గేదెల విషయంలో తలెత్తిన వివాదంతో ఒకరి పై ఒకరు రాళ్ళతో, కత్తులతో దాడులు చేసుకున్నారు. దాడిలో మదన కృష్ణ, భీమాల రమేష్, వై.ఏడుకొండలు, అంజి, కోటయ్య, వెంకటేశ్వర్లు తలలకు గాయాలయ్యాయి. వీరిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. సంఘటనపై రూరల్ పోలీసులు వివరాలు సేకరించారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు



వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



అమరేశ్వరాలయంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం

సత్తెనపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయం, వడ్డవల్లిలో ఉన్న శ్రీరామాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం, వేణుగోపాల స్వామి దేవాలయం తదితర దేవస్థానాల్లో శుక్రవారం భక్తులు స్వామి వార్లను ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న శ్రీ రామాలయం, వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారు బంగారం నామం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

● సత్తెనపల్లి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న దేవాలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని నందిగామలో ఉన్న శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాల్లో 24 గంటల ఏకనామ సంకీర్తన నిర్వహించారు. గ్రామానికి చెందిన రాజ రాజేశ్వరి భజన బృందం, సీతారామాంజనే య భజన బృందం, శ్రీ రాజ్యలక్ష్మి భజన బృందం, మేడికొండూరుకు చెందిన శ్రీ ప్రసన్నాంజనేయ భజన బృందం సభ్యులు ఆలయంలో భక్తి గీతాలు ఆలపించారు.



పిడుగురాళ్లలో కల్యాణ వేంకటేశ్వరస్వామి



మాచర్లలో ఉత్తరద్వారంలో చెన్నకేశవస్వామి

● పిడుగురాళ్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు, భక్తులకు స్వామివారు ఉత్తర ద్వారం గుండా దర్శనమిచ్చారు. ప్రజాశక్తినగర్‌లోని శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వెంకటేశ్వరస్వామి, షిరిడీ సాయి దేవాలయంలో, ప్రజాశక్తిలోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో, మాయబజార్‌లోని రామాలయంలో స్వామి ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు.

● అమరావతి, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని శుక్రవారం ఉదయం పలు ఆలయాలలో ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ప్రధానంగా వైకుంఠపురం గ్రామంలో ఉన్న కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై ఉత్తర ద్వారంలో ఉంచి భక్తులకు దర్శనం కల్పించారు. అమరావతిలోని అమరేశ్వరాలయం, కోదండరామాలయం, గీతామందిరం, పాండురంగస్వామి ఆలయాలలో స్వామి ఉత్తర ద్వార దర్శనం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో స్వామి ఉత్తర ద్వార దర్శనాలు తిలకించి ఆలయాలలోని మూల విరాట్‌లకు పూజలు నిర్వహించారు. ఉదయం పది గంటలకు స్వామి గ్రామోత్సవం కన్నుల పండువగా జరిగింది.

● క్రోసూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : వైకుంఠ ఏకాదశి వేడుకలు మండలంలోని పలు దేవాలయాల్లో శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. క్రోసూరులోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఉత్సవమూర్తులను ఉత్తర దిశగా కళ్యాణ మండపంలో ఉంచి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కోలా టాలు, భక్తి గేయాలాపనలు అలరించాయి. పిడుగురాళ్ళ బస్టాండ్ సెంటర్‌లోని నరసింహాస్వామి దేవాలయంలో, క్రోసూరు కొండ మీద ఉన్న లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో, అనంతవరంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో, దొడ్లేరు, 88 తాళ్ళూరు, అందుకూరు గ్రామాల్లో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనం చేయించారు. సామూహిక విష్ణు సహస్ర నామార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

● దాచేపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు కోసూరి రవి కుమారాచార్యులు, పల్లప్రోలు అనురాధలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు యలమల నరేష్, స్వామి మోహన్‌రావు తదితరులు ప్రత్యేక ప్రసాదాలు పంపిణీ చేశారు. విష్ణు సహస్రనామ పారాయణం, గోదాదేవి పాశురాలు పఠనం గావించారు. శ్రీ వెంకటేశ్వర మహిళా మండలి, అంకమ్మతల్లి భక్త సమాజం సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

● మాచవరం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆయా గ్రామాల దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మోర్జంపాడు శివారు బుగ్గమల్లేశ్వర స్వామి దేవాలయంలో, మాచవరంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మోర్జంపాడులోని లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో కూడా పూజా కార్యక్రమాలు చేపట్టారు.

● మాచర్లటౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలో ఉన్న శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి భక్తులకు ఉత్తర ద్వార దర్శనమిచ్చారు. కటకం శేషగిరిరావు, లక్ష్మీ కోటేశ్వరి దంపతులు స్వామి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సాంబయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● మాచర్ల రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విజయపురిసౌత్‌లో గల శ్రీసీతారామాలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్చకుడు గుడిపూడి బ్రహ్మాచార్యులు ఆధ్వర్యాన స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం 4 గంటల నుంచి భక్తులకు స్వామి వారు ఉత్తరద్వారంగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● అచ్చంపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సీతారామస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు స్వామి దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

● రెంటచింతల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం వివిధ ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. సుబ్బన్న తోట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, రెంటచింతల, రెంటాల కృష్ణానది ఒడ్డున గల సత్రశాల శ్రీగంగా భ్రమరాంబ మల్లికార్జునస్వామి, రెంటచింతల, రెంటాల గ్రామాల్లోని శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ వాసవి మాత ఆలయం, వెంకటేశ్వరస్వామి మాణ్యంలో, రామాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు, మారుతి శర్మ, విజయమోహన్, శ్రిష్టి శర్మ, ఎండోమెంట్ ఈవో రామిరెడ్డి నేతృత్వంలో వేకువజామునుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల చైర్మన్లు కట్టమూరి వెంకటనాగేశ్వరరావు, నాశం పెదబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● రాజుపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాలలో వైకుంఠ ఏకాదశి అత్యంత వైభవంగా నిర్వహించారు. రాజుపాలెంలో ఉన్న పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు చైర్మన్ పొత్తూరి వెంకట రమసుబ్బారావు దంపతులు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



స్కాలర్స్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలలో కోలాటం ప్రదర్శిస్తున్న విద్యార్థినులు



గురజాలలోని శ్రీవికాస్ స్కూల్‌లో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు

పిడుగురాళ్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్లలోని స్కాలర్స్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేటలోని కేర్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కె.కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్‌చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం పలు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఆయన బహుమతులు అంద జేశారు. పలురకాల వేషధారణలతో నృత్యాలు, కోలాట ప్రదర్శనలు, స్కిట్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ జి శ్రీనివాసరెడ్డి, ఎం.జగదీష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బోధి పాఠశాలలో...

తుమ్మలచెరువులోని బోధి సిబిఎస్ఇ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు భోగిపండ్లు పోసి సంక్రాంతి సాంప్రదాయ పద్ధతిలో వస్త్రాలు ధరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెం ట్ సునీతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● అమరావతి, జనవరి 10(ఆంధ్రజ్యోతి) వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలో రంగురంగుల రంగవల్లులు, భోగిమంటలు వేసి పొంగళ్లు పొంగించారు. చిన్నారులకు భోగిపళ్లు పోశారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు చింకా నాగలక్ష్మి, ఏపీఎం కృష్ణప్రియ, యానిమేటర్లు, గ్రామసమైఖ్య సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● సత్తెనపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. పట్టణంలోని విద్యా కేంద్రం హైస్కూల్, చైతన్య స్కూల్, అమరా వతి పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినీ, విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. పాఠశాలల ఆవరణలను రంగు రంగుల ముగ్గులతో తీర్చిదిద్దారు. ఆయా పాఠశాలల్లో భోగి మంటలు వేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

● గురజాలటౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీవికాస్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు ఆధ్వర్యాన భోగి మంటలు వేశారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు జరిపారు. విద్యార్థులకు పలు ఆటల పోటీలు జరిపారు. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● కారంపూడి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక సెయింట్‌జాన్స్ హైస్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసి పతంగులు ఎగురవేశారు. చిన్నారులు హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రెవరెండ్ మర్రి అనిల్‌కుమార్, ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమ తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



మంత్రి లోకేశ్‌ను కలసి వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పెదకూరపాడు నియోజకవర్గంలోని పలు సమస్యలపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలసి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ విన్నవించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలసి నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి, సమస్యల గురించి వివరించారు.

పశువుల షెడ్లు ప్రారంభం

బెల్లంకొండ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పశువుల షెడ్లకు అధికారులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు ఏపీవో కోటమ్మ తెలిపారు. మొత్తం ఎనిమిది షెడ్లను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సముద్రం, మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ, వెంకటాయపాలెం మాజీ సర్పంచ్ శ్రీరామ్మూర్తి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస నాయక్, గుడిసె కొండయ్య, కోర్ కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి, మేళ్ళం యలమంద, మాజీ డీలర్ సురేష్, బీఎఫ్‌టీ సుశీల, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మండల స్థాయి అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



ఎర్రబాలెంలో గోశాలను ప్రారంభిస్తున్న కాండ్రు కాశయ్య

● క్రోసూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో శుక్రవారం పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా నిర్మించిన గోశాలను మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాండ్రు కాశయ్య ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో మొత్తం 14 గోశాలలను నిర్మించినట్లు తెలిపారు. శుక్ర, శని వారాల్లో ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులు గోశాలల ను ప్రారంభిస్తారని తెలిపారు. జడ్పీటీసీ జమీల, ఎంపీపీ పీ.కోటయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీవో జీ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ అనుముల వెంకట రామిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు గుడిపాడు బాషా పాల్గొన్నారు.

● అచ్చంపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : గోకులం రైతులకు వరమని టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం అన్నారు. శుక్రవారం పల్లె పండుగలో భాగంగా అచ్చంపేట మండలంలో నిర్మించిన 11 గోకులం షెడ్లను ప్రజా ప్రతినిధులతో కలసి అధికారులు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల బాపిరాజు, బత్తుల శ్రీనివాసరావు, డీసీ చైర్మన్ పుసుపులేటి పాపిరెడ్డి, ఎంపీడీవో కోయ శ్రీనివాసరావు, వెటర్నరీ డాక్టర్ సీతాదేవి తదితరులు పాల్గొన్నారు. గోకులాలను పెదపాలెం, చల్లగరిగ, చెరుకుంపాలెం, తాళ్ళచెరువు, రుద్రవరం, ఆర్‌కేజీపాలెం తదితర గ్రామాల్లో ప్రారంభోత్సవాలు నిర్వహించినట్లు వెటర్నరీ డాక్టర్ స్వాతిదేవి తెలిపారు.

● మాచవరం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తపాలెం గ్రామంలో మూడు మినీ గోకులాలను శుక్రవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన గుదె సత్యనారాయణ, జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, బొల్లా రమణయ్య నిర్మించుకున్న ఈ మినీ గోకులాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యామని రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు బడిగుంచుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంగళరావు, ఏపీవో జే.వెంకటేశ్వర్లు, ఏఈ నాగేశ్వరరావు, పశు వైద్యాధికారి వెంకటేశ్వరరావు, జె.సైదయ్య, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

● పెదకూరపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పాడి పరిశ్రమకు చేయూతను అందించటమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు, సర్పంచ్ గుడిపూడి రాజు అన్నారు. పెదకూరపాడులో పశు పోషకులు ఏటుకూరి లక్ష్మయ్య, పరుచూరి వెంకట కృష్ణ, గల్లా సురేష్ నిర్మించిన గోకుల షెడ్లను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, చెన్నుపాటి బుల్లిబాబు, నాదెండ్ల కల్పన, ఎంపీడీవో రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

● ముప్పాళ్ళ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నార్నెపాడు, లంకెలకూరపాడు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన మినీ గోకులాలను టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతుల కు మేలు జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీజే విలియమ్స్, నాయకులు అత్తోట వెంకటకృష్ణ, నార్నెపాడు సర్పంచ్ యలమందరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ అనూరాధ



అనూరాధకు స్థలపురాణం చెపుతున్న అర్చకులు ద్వారకనాథాచార్యులు

అమరావతి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్క రించుకుని మండల పరిధిలోని వైకుంఠపురంలోని క్రౌంచగిరిపై స్వయంభువు గా వెలసిన వేంకటేశ్వర స్వామిని ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ శుక్రవారం దర్శించారు. అనూరాధ పేరు మీద ఆర్చకులు కోసూరి ద్వారకనాథాచార్యులు స్వామికి పూజలు నిర్వహించి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ స్థలపురాణాన్ని అర్చకులను అడిగి తెలుసుకున్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు

పెదకూరపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 75 తాళ్ళూరులో శుక్రవారం కాటూరి మెడికల్ కళాశాల సౌజన్యంతో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ, మాగులూరి ఫౌండేషన్ అధ్యక్షుడు భాను ప్రకాష్, రాష్ట్ర మహిళా టీడీపీ నేత వేగుంట రాణి, కుంచనపల్లి కిరణ్, వెంకటరెడ్డి, కోటిరెడ్డి, మోదుదల చంద్రశేఖర్, జయ రామిరెడ్డి, సుందర రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి : ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ

బెల్లంకొండ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : వచ్చే వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని మండల అధ్యక్షురాలు చెన్నపరెడ్డి పద్మ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. పద్మ మాట్లాడుతూ గ్రామాల్లో చేతి పంపులు మరమ్మతులకు గురైతే వెంటనే చేయించి నీటి కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి తప్పకుండా మండల స్థాయి అధికారులు హాజరుకావాలని, ప్రజా ప్రతినిధులు చెప్పే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో హనిమిరెడ్డి, జడ్పీటీసీ వెంకటరెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో ప్రతి ఒక్కరికి పని కల్పించాలి : పిడి


దాచేపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పనుల్లో ప్రతి ఒక్కరికి పని కల్పించాలని పల్నాడు జిల్లా పీడీ సిద్దలింగమూర్తి శుక్రవారం తెలిపారు. దాచేపల్లిలోని జాతీయ ఉపాధిహామీ పథకం పనుల్లో పదిరోజులుగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.6 కోట్ల 25 లక్షల పనులు జరిపారు. ఈ పనులలో రూ.58,600 రికవరీ జరిగింది. ప్రధానంగా కూలీలు విధులకు హాజరు కాకుండానే మచ్చర్లు వేసినట్లు అధికారులు గుర్తించారు. వీటిపై ఆయా గ్రామాలలోని ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రికవరీకి ఆదేశించారు. ఎస్ఆర్‌పీ కె.రాజు, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ జి.విజయ, క్వాలిటీ కంట్రోల్ కె.ప్రభాకరరావు, ఏపీడీ మల్లికార్జునరావు పాల్గొన్నారు.


పెదపాలెం యువకుడికి కెమిస్ట్రీలో పీహెచ్‌డీ



యలమందరావు

అచ్చంపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెదపాలెం గ్రామానికి చెందిన కే.యలమందరావు కెమిస్ట్రీలో యోగి వేమన యూనివర్శిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందినట్లు ఆయన శుక్రవారం తెలిపారు. ఐల్లిమర్స్‌పై అధునాతన పరిశోధన చేసిన యలమందరావుకు యోగి వేమన యూనివర్శిటీ డాక్టరేట్‌ను అందజేసింది. పలువురు అధ్యాపకులు, ఆచార్యులు యలమందరావును ప్రశంసించారు.





ఓ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో అమ్మకం కోసం ఉంచిన వివిధ రకాల పందెం కోళ్ల

ఆన్‌లైన్‌లో పందెం కోళ్లు





సంక్రాంతి పండుగ వచ్చిందంటే సంప్రదాయ పిండివంటలతోపాటు అందరినీ ఉర్రూతలూగించేవి కోడి పందాలే. గతంలో పల్లెటూర్లకే పరిమితమైన పందాలు ఇప్పుడు సంప్రదాయం పేరుతో పట్టణాల చెంతకూ చేరిపోయాయి. కోడి పందాల కోసమని ప్రత్యేకంగా పెంచుతున్న పందెం కోళ్లు రూ. లక్షలు పలుకుతున్నాయి. ఇప్పటి వరకు ఇదంతా చుట్టపక్కల గ్రామాల్లో తెలిసిన కోళ్ల పెంపకందారుల దగ్గర బేరాలు జరిగిపోతే, మరికొందరు ఇంకో అడుగు ముందుకు వేసి పందెం కోళ్లను ఆన్‌లైన్‌లోపెట్టిమరీ అమ్మేస్తున్నారు. జాతి, సైజును బట్టి రేట్లు పలుకుతుంటే, కొందరు యూట్యూబర్స్ తమ యూట్యూబ్ ఛానల్స్ ద్వారా కోళ్లను చూపించి, రేటు, ఫోన్ నంబర్ పెట్టి అమ్మకాలకు మార్గం చూపుతున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఆన్‌లైన్ పందెం కోళ్ల అమ్మకాలు జోరందుకుంటున్నాయి.





ఆన్‌లైన్‌లో, యూట్యూబ్ ఛానల్స్‌లో పందెం కోడి రేట్లు, అడ్రస్, ఫోన్ నంబర్‌లుపెట్టి అమ్మకాలకు సిద్ధం చేసిన పుంజులు








తెనాలి, జనవరి 10, (ఆంధ్రజ్యోతి): గుంటూరు, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య జిల్లా, పాత గోదావరి జిల్లాల్లో వీటి జోరు మూడు బుకింగ్‌లు, ఆరు ఆన్‌లైన్ బేరాల కింద సాగిపోతోంది. ఇదిట్లా ఉంటే, కోడి పందెం వేసేందుకు పుంజు కాలికి కట్టే కత్తులు నుంచి, పదునైన గోరు తరహాలో ఉండే సాధనాలూ ఆన్‌లైన్‌లో అమ్మేస్తున్నారు. జంతు క్రూరత్వ నిరోధచట్టం 1960 వచ్చాక కోడి పందాలపై నిషేదం వచ్చింది. 2015లో భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం దీనిపై నిషేదం కొనసాగింపును సమర్థించింది. అయితే 2018లో మాత్రం కత్తులు, బ్లేడ్‌ల వంటి వాటిని ఉపయోగించకుండా, పందాలు కాయకుండా సంప్రదాయ పద్ధతిలో పందాలు పండుగ పర్వదినాల్లో వేసుకునేందుకు మాత్రం షరతులతో కూడిన అనుమతినిచ్చింది. అయితే దీనిని ఆసరా చేసుకుని పందెం రాయుళ్లు ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా రూ. వేల కోట్ల పందాలకు బరులు సిద్ధం చేస్తూనే వచ్చారు.

ఆన్‌లైన్ సైట్‌లలో పుంజుల అమ్మకాలు..

2019లో పందె వేస్తుండగా చూస్తున్న వ్యక్తికి కోడి కాలికి కట్టిన కత్తి తగిలి చనిపోయిన నేపథ్యంలో పందాలపై నిషేదం విధించాలని బలంగా వినిపించినా, అప్పట్లో వైసీపీ ప్రభుత్వ పెద్దలు రూ. కోట్ల విలువైన పందేలకే విలువివ్వటంతో ఎటువంటి ఆటంకం కలగలేదు. ఇప్పుడు కూడా పందెం కోడి కాలు దువ్వుతూనే ఉంది. దీంతో పందెం కోళ్లకు మంచి గిరాకీనే వచ్చింది. బయటి మార్కెట్‌లో ఒక్కో పందెం కోడి రకాన్ని బట్టి రూ. 20వేల నుంచి రూ. లక్ష వరకు పలుకుతుంటే, ఆన్‌లైన్‌లో మాత్రం రూ. 4వేల నుంచి రూ. 25వేల వరకు పందెంకోళ్ల ధరలు పెట్టటం విశేషం. కాకి, కాకి నెమలి, కాకి డేగ, కోడి నెమలి, సవల, నెమలి కక్కిర, అబ్రాస్, ఎర్రడేగ, నలుపు గౌడు, డేగ, పింగళి, వంటి రకాలను చూపించి రేట్లు ఆన్‌లైన్‌లో పెట్టారు. వాటితోపాటే వారి కోళ్ల ఫారం అడ్రస్, ఫోన్ నంబర్‌లు ఇచ్చేసి, వాటి ఆధారంగా అమ్మకాలు జరిపేస్తున్నారు. దీంతో ఆన్‌లైన్ బేరాలూ పెరిగిపోయాయి.

- వాటి గుణగణాలు, జాతి వివరాలు పెట్టి అమ్మకాలు
- వీటిపై యూట్యూబర్‌ల ప్రత్యేక వీడియో ప్రచారం
- కొన్ని సైట్‌లలోనూ అమ్మకానికి పుంజులు
- పుంజుతో పాటు, కత్తులు, ఆహారం అన్నీ ఆన్‌లైన్‌లోనే..
- తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాల జోరు



పందెం పుంజులకు ప్రత్యేక ఆహారం

ఆన్‌లైన్‌లోనూ పందేలు సంసిద్ధం..

ఇదిట్లా ఉంటే... ఇప్పటి వరకు క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ వంటి క్రీడలపై ఆన్‌లైన్ పందాలకు సిద్ధపడ్డట్టే, కోడి పందాలకూ సిద్ధపడుతున్నారు. కొన్ని ప్రత్యేక సైట్‌లు లైవ్‌లో పందాలు చూపించి వాటిపై పందాలు కాసుకునేలా ఆన్‌లైన్ జూదానికి ఏర్పాట్లు చేయటం కొసమెరుపు. మరోపక్క కోడి పందాల తరహాలో ఆన్‌లైన్‌లో మనమే పందాలు వేసేలా, ఒక కోడిని ఎంపిక చేసుకుని పందానికి దిగే తరహాలో కొన్ని నిషేదిత ఆన్‌లైన్ సైట్లు వీటిని ఏర్పాటు చేయటం గమనార్హం. ఇవికాక కోళ్ల పెంపకం పుస్తకాలు ఎప్పటి నుంచో ఆన్‌లైన్‌లో దొరికేస్తుంటే, కొత్తగా పందెం కోళ్ల పెంపకానికి సంబంధించిన జాగ్రత్తలతోనూ పుస్తకాలు ఆన్‌లైన్‌లోకి వచ్చేశాయి. కుక్కుట శాస్త్రం పేరుతో తెలుగులోనే పుస్తకాలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. మొత్తం మీద ఆన్‌లైన్‌లో కోడి పందానికి సంబంధించి ఏది కనిపించినా వదలకుండా ఆసక్తిగా వీక్షకులు ఆదరించటం పండుగ సంప్రదాయ వేడుకలపై, పందాలపై ఉన్న ఆసక్తికి నిదర్శనమే.



బోనులో ఉంచిన కోడిపైకి మరో పుంజును వదిలి పందెం వేస్తున్న చిత్రం



పందెం వేసే కోళ్ల కాలికి కట్టే కత్తులు, పదునైన గోళ్లవంటి సాధనాలు అమ్మకానికి ఆన్‌లైన్‌లో దర్శనం

యూట్యూబ్‌లో పుంజుల సమాచారం..

కోడిని ఇస్తూనే ఏ రోజు ఏ రకం పుంజు పందె గెలుస్తుంది? ఏ రోజు ఏ దిశలో పుంజును పందానికి వదలాలి? గ్రహాలు, రాశులు ఆధారంగా ఏ రకం కోడి పందెం గెలుస్తుందనే సూచనలూ ఆన్‌లైన్‌లో పెట్టేస్తున్నారు. ఇవన్నీ కాకుండా వారఫలాలూ కోళ్లకు వర్తిస్తాయంటూ మరికొన్ని జాగ్రత్తలూ వివరిస్తున్నారని కొనుగోలుదారులు చెబుతున్నారు. సంక్రాంతి పండుగ మూడు రోజులలో భోగి రోజున గౌడ నెమలి, నెమలి రకానికి చెందిన పుంజులు గెలుస్తాయని, 14వ తేదీ మకర సంక్రాంతి రోజున యాసర, కాకిడేగ, కాకి నెమలి వంటి పుంజులు, 15వ తేదీ కనుమ రోజున డేగ, ఎర్రకాకి వంటి రకాలు గెలుస్తాయంటూ నక్షత్ర బలాన్ని బట్టి సూచనలివ్వటం విశేషం. అయితే ఇవన్నీ యూట్యూబ్‌లో దర్శనమిస్తుంటే, పక్షం రోజుల నుంచి వీటిని వీక్షించేవారి సంఖ్యా పెరిగిపోతోంది. పందెం కోడిని పందెంలో అలుపు రాకుండా ఎట్లా ఈత కొట్టించాలి, వాటికి పందానికి సిద్ధంచేసే ముందు ఏ ఆహారం పెట్టాలి? వంటి సూచనలూ ఉచితంగా అందించేస్తున్నారు. దీంతో ఆన్‌లైన్ వ్యాపారానికి మంచి డిమాండ్ పెరిగింది.

కోట్లు కొల్లగొట్టినా..

చర్యలేవీ ?

(5వ పేజీ తరువాయి)

సీఈఓ ఉద్దేశ పూర్వక జాప్యం ప్రదర్శించినట్లు వెల్లడించింది. చట్టబద్ధమైన విధుల నిర్వహణలో బ్యాంకులోని అన్ని స్థాయిల్లోని అధికారులు విఫలం అయినట్లు నిర్ధారించింది. అక్రమాల ఉప్పు అందినప్పుడే బ్యాంకు ప్రధాన కార్యక్రమంలోని అధికారులు మేల్కొనుంటే ఇంత పెద్ద మోసం జరిగేది కాదని సహకార అధికారులు చెబుతున్నారు.

సీఈఓ మార్పు షురూ !

డీసీసీ వ్యవహారం లో అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఈఓ కృష్ణవేణి ని మార్చేందుకు రంగం సిద్ధం అయ్యింది. ఆమె స్థానంలో కొత్త సీఈఓ ను నియమిస్తున్నట్లు ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. నూతన సీఈఓ ను నియమించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇప్పటివరకు జరిగిన బ్యాంకు అక్రమాల్లో అన్ని స్థాయిల అధికారుల పాత్ర ఉందని ప్రాథమిక విచారణలో తేలినట్లు సహకార శాఖ ఉన్నతాధికారి వెల్లడించారు. అందరిపై క్రిమినల్ చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం తో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

120 రోజుల్లో పూర్తి కానున్న విచారణ

రాష్ట్ర సహకార శాఖ జీడీసీసీ అక్రమాలపై సెక్షన్ 51కింద విచారణకు ఆదేశించింది. చట్టబద్ధత కలిగిన ఈ విచారణ ప్రక్రియ 120 రోజుల్లో ముగియాలి. జిల్లాలోని 42 జీడీసీసీ శాఖల్లో జరిగిన అన్ని రకాల లావాదేవీలపై ఈ విచారణ జరుగుతుంది. స్వల్ప, మధ్య తరహా,దీర్ఘకాలిక రు ణాల మం జూరు, రికవరీ తది తర అంశాల పై లోతుగా వి చారణ జరుపుతారు. రుణాల మం జూరులో ఏ విధమైన నియమ నిబంధనలు పాటించా రు అన్న దానిపై పరిశీలన చేస్తారు. అవికాక కేంద్ర కార్యాలయంలో జరిగిన ఉద్యోగ నియామకాలు, బదిలీలు, నకిలీ సర్టిఫికెట్లు తదితర అంశాల పై కూడా విచారణ జరుపుతారు. సెక్షన్ 51 విచారణ పూర్తి అయిన తరువాత తీవ్రమైన చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది.

గోకులం గగ్గోలు

(5వ పేజీ తరువాయి)

నుంచి ఆరు పశువుల యూనిట్ల షెడ్ల నిర్మాణం చేపట్టారు. చెప్పిన విధంగా విడతల వారీగా బిల్లులను చెల్లించకపోతుండటంతో షెడ్ల నిర్మాణాలను పాడి రైతులు చాలావరకు నిలిపివేశారు. షెడ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు బిల్లుల కోసం కళ్లకాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు.

చెల్లింపులపై స్పష్టత లేదు..

గోకులం షెడ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పిల్లర్, రూఫ్, ఫ్లోరింగ్, ఫినిషింగ్ దశల్లో నాలుగు విడతలుగా బిల్లులు చెల్లించాలి. లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాకు ఉపాధి పథకం కింద బిల్లులు జమ చేయాలి. పశువుల షెడ్లకు లబ్ధిదారుడు 10 శాతం చెల్లిస్తే 90 శాతం ప్రభుత్వం నిధులు ఇవ్వాలి. కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకందారులు వాటా ధనం మొత్తం వ్యయంలో 30 శాతం చెల్లిస్తే 70 శాతం ప్రభుత్వం చెల్లించాలి. అయితే నెల రోజులకుపైగా ఉపాధి హామీ పథకం స్లాట్ నుంచి బిల్లులు విడుదల కావడంలేదు. దీంతో లబ్ధిదారులు ఉపాధి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే బిల్లుల చెల్లింపులపై అధికారుల నుంచి సరైన సమాధానం లేదని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

2018 నుంచి బిల్లుల పెండింగ్

టీడీపీ హయాంలో 2018లో మినీ గోకులం పథకం కింద రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్ల బిల్లులు నేటికీ చెల్లించలేదు. నాలుగు పశువులు ఉంటే రూ.1.5 లక్షలు, ఆరు పశువులకు రూ.1.8 లక్షలను షెడ్ల నిర్మాణాలకు గత టీడీపీ ప్రభుత్వం కేటాయించింది. దీంతో అప్పట్లో పాడి పోషకులు పెద్దఎత్తున షెడ్లను నిర్మించుకున్నారు. అయితే ఎన్నికలు జరిగి 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో గోకులం షెడ్ల బిల్లులను పక్కనపెట్టేసింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలో దాదాపు రూ.50 కోట్లకు పైగా బిల్లుల బకాయిలు ఉన్నట్లు పశు సంవర్ధకశాఖ లెక్కలు తెలియజేస్తున్నాయి. బిల్లులు చెల్లించాలని రైతులు పలుమార్లు ఆందోళన చేసినా వైసీపీ ప్రభుత్వం స్పందించలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో బిల్లులు చెల్లించి తమకు న్యాయం చేస్తుందని రైతులు గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారు.

మిర్చియార్డులో ఢిల్లీ బృందం పర్యటన



మిర్చియార్డులో పర్యటిస్తున్న ఢిల్లీ బృందం

గుంటూరుసిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి అనే నినాదంలో భాగంగా ప్రధాన మంత్రి కార్యాలయంలోని ఓడీఓపీ విభాగంలో పనిచేస్తున్న అధికారుల బృందం శుక్రవారం గుంటూరు మిర్చి యార్డుని సందర్శించారు. డాక్టర్ ఇషదీప్, డాక్టర్ దివ్య బృందం ముందుగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిర్చి ఫోటో ఎగ్జిబిషన్‌ను పరి శీలించారు. కలెక్టర్ నాగలక్ష్మితో భేటీ అనంతరం లాం ఉద్యాన వర్సిటీని, అంకిరెడ్డిపాలెంలోని విశ్వసాయి ఫుడ్స్, కోల్డ్‌స్టోరేజ్, గుంటూరు మిర్చియార్డును సందర్శిం చారు. మిర్చియార్డులో ఈ-నామ్ నిర్వాహణతీరుపై యార్డుకార్యదర్శి వినుకొండ ఆంజనే యులు, యార్డు ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం కేంద్ర బృందానికి వివరించారు. కార్యక్రమంలో ఆసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్, డాక్టర్ సీవీ రమణ, డాక్టర్ సి. శారద పాల్గొన్నారు.



మంత్రి అనగానికి శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఏలూరి సాంబశివరావు

ఘనంగా మంత్రి అనగాని జన్మదినోత్సవం

- శుభాకాంక్షలు తెలిపిన నేతలు, ప్రముఖులు

రేపల్లె, జనవరి 10(ఆంధ్రజ్యోతి): తీరప్రాంత అభివృద్ధికోసం కృషి చేస్తానని రెవెన్యూశాఖామంత్రిఅనగాని సత్యప్రసాద్ అన్నారు.శుక్రవారం పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గం నుంచి వేలాది సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని మంత్రి అనగానికి గజమాలలు వేసి పుష్పగుచ్చాలు ఇచ్చి కేక్‌కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణా,పశ్చిమడెల్టా ప్రాజెక్టు కమిటి చైర్మన్ పంతాని మురళీధరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తాతా ఏడుకొండలు, కేసనరామకృష్ణ, పూషడపు కుమారస్వామి, కొపనాతి రాజశేఖర్, ఓగిబోయిన వెంకట్‌యాదవ్, కొలసాని రాము, నర్రా సుబ్బయ్య, మేకా శివరామకృష్ణ, విచారపు వీరయ్య, చింతల సుబ్బారావు, మల్లాది రామకృష్ణ, గోగినేని పట్టాభి రామారావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, మద్రాసు సాంబశివరావు, పంతాని సాయికుమార్, దేవగిరి రవి, కేసన వాసు, యరగళ్ళ శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.

సంక్రాంతి రద్దీ



గంటల తరబడి పడిగాపులు.. బస్సుల్లో సీట్లు కోసం ఎగబడు తున్న ప్రయాణీకులు.. ఇదీ శుక్రవారం ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో ప్రయాణీకులు పడిన ప్రయాణ కష్టాలు. సంక్రాంతి పండుగ రద్దీ ఆర్టీసీకి శుక్రవారం నుంచే ప్రారంభమైంది. విద్యా సంస్థలకు ఈనెల 10వ తేదీ నుంచే ప్రకటించటంతో పెద్ద ఎత్తున ప్రయాణీకులు సంక్రాంతి పండుగకు సొంతూళ్ళకు పయనమయ్యారు. అటు గుంటూరు రైల్వే స్టేషన్‌లోనూ ప్రయాణికుల రద్దీ స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా సుదూరం వెళ్లాల్సిన ప్రయాణికులు రిజర్వేషన్ ఖరారు కాకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



బస్సుల్లో సీట్ల కోసం ఎగబడుతున్న ప్రయాణీకులు



గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ కోసం ఆర్టీసీ అధికారులు సాధారణ సర్వీసులతో పాటు అదనపు సర్వీసులను ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్ళిన ప్రయాణీకులు గుంటూరు చేరుకునేందుకు హైదరాబాద్, చెన్నై, బెంగళూరుతో పాటు విశాఖ వంటి దూర ప్రాంతాల నుంచి గుంటూరుకు వచ్చేలా బస్సులను ఏర్పాటు చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా జిల్లా పరిధిలోని ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణీకులు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. రద్దీకి అనుగుణంగా బస్సులను సమకూర్చటంలో విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గుంటూరు - తెనాలి, గుంటూరు- విజయవాడ, గుంటూరు - బాపట్ల, చీరాల, గుంటూరు-నరసరావుపేట, సత్తెనపల్లి, మాచర్ల, పిడుగురాళ్ళ వంటి ప్రాంతాలకు రద్దీ కనిపించింది. ప్రధానంగా పల్నాడు ప్రాంతం వైపునకు ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవటంతో బస్టాండ్‌లోనే పడిగాపులు కాయాల్సి వచ్చింది.

సీట్ల కోసం ఎగబడిన ప్రయాణీకులు

పల్నాడు ప్రాంతంలోని నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, మాచర్ల, వినుకొండ వంటి ప్రాంతాలకు ప్రయాణీకుల రద్దీ కనిపించింది. బస్సులు బస్టాండ్‌లోకి రాగానే సీట్ల కోసం ప్రయాణీకులు ఎగబడ్డారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రయాణీకుల రద్దీ ఉన్న రూట్లలో అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

రైల్వే స్టేషన్‌లోనూ అదే రద్దీ..

గుంటూరు రైల్వేస్టేషన్ రద్దీగా మారింది. ముఖ్యంగా శుక్రవారం సాయంత్రం విజయ వాడ - లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ వచ్చిన సమయంలో వేల మంది ప్రయాణీ కులు ఆ రైలులో బోర్డింగ్ అయ్యారు. అలానే నంద్యాల మార్గంలో బెంగళూరు, హుబ్లీ తదితర ప్రాంతాలకు వెళ్లే రైళ్లు కూడా కిక్కిరిసిపోయాయి. తిరుపతిలో 10 రోజుల పాటు వైకుంఠద్వారం తెరుచుకొని ఉంటున్నందున చాలామంది ఈ సెలవుల్లో ఆ దేవదేవుడిని దర్శించుకొనేందుకు తిరుపతికి బయలుదేరారు. అలానే ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో కుంభమేళా జరగనుండటంతో అక్కడికి వెళ్లేందుకు చాలామంది విజయవాడ నుంచి టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొన్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్టణం తదితర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో బెర్తులు లభ్యం కాని పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లతో పాటు జనసాధారణ రైళ్లను కూడా శుక్రవారం నుంచి నడపడం ప్రారంభించింది. ఇది కొంతమేరకు ప్రయాణీకులకు ఉపశమనం కలిగించింది.



శుక్రవారం సాయంత్రం లింగంపల్లి ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌కు గుంటూరు రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ దృశ్యం



పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11226, 99854 11220
99852 07026

అగ్రిగోల్డ్ డబ్బులు కొల్లగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి: ముప్పాళ్ల

నరసరావుపేట టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫేక్ పేర్లతో అగ్రిగోల్డ్ డబ్బులు కొల్లగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్, ఏజెంట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నరసరావుపేట జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తులసి బాబు అనే వ్యక్తి 90ఫేక్ పేర్లతో రూ.18 లక్షలు కొల్లగొట్టారని వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయాలన్నారు. తులసీబాబు గత సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్‌కు అప్తమిత్రుడన్నారు. అతనిపై తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అగ్రిగోల్డ్ కేసులు త్వరిగతిన విచారణ చేసి అగ్రిగోల్డ్ ఆస్తులు విక్రయించి బాధితులకు అందజే యాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రొంపిచర్ల, జనవరి 10 (ఆంధ్రజోతి): మండలంలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ రాంబాబు శుక్రవారం తెలిపారు. పిడుగురాళ్లలోని సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపి వేస్తామన్నారు. మూడో ఫేజ్ కరెంటు శనివారం తెల్లవారు జామున 12 గంటల నుంచి ఉదయం 9గంటల వరకు ఇస్తామన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ విని యోగదారులు గమనించాలని కోరారు.

త్రిపురాపురం మేజరు మరమ్మతులు ప్రారంభం

నూజెండ్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): త్రిపురాపురం మేజరు మరమ్మతులను శుక్రవారం డీసీ చైర్మన్ గంగినేని రాఘవ ప్రారంభించారు. పీబీసీ కాలువ నుంచి మేజరుకు ఇరువైపులా చెట్లు తొలగింపు, కాలువ కట్టల మరమ్మతలు చేపట్టారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు అంజిరెడ్డి, జే.నరసింమా రావు, జే.వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దినోత్సవం

నరసరావుపేట టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో శుక్రవారం హిందీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకోవటం వల్ల అన్ని రాష్ట్రాల్లోనూ ఉపయోగపడుతుందన్నారు. హిందీ విభాగ అధ్యక్షురాలు డాక్టర్ సరళాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంటర్, డిగ్రీలలో విద్యార్థులకు 90 శాతం వచ్చిన వారికి బహుమతులు అందజేశారు.

● నరసరావుపేట రూరల్: మండలంలోని లింగంగుంట్లలోని శంకర భారతీపురం జిల్లా పరిషత్ హైస్కూలులో హిందీ భాషా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం.పార్వతి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట సమయంలో భారతీయులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు హిందీ భాష ఎంతో ఉపయోగపడిందన్నారు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి హిందీభాషకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. కార్యక్రమంలో స్కౌట్ టీచర్ మామిళ్ళ కృష్ణయ్య, డి.అరుణ రావు, శాంతకుమారి, పమ్మి వెంకటరెడ్డి, ఫాతిమా, మధు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ భవనాలకు అద్దెలు చెల్లించాలి

వినుకొండ టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా జిల్లా పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్‌లో పెండింగ్ బకాయిలను షాపు యజమానులు తక్షణమే చెల్లించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సీహెచ్‌కృష్ణ ఆదేశించారు. వినుకొండ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని జిల్లా పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్‌ను సీహెచ్‌కృష్ణ శుక్రవారం పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లోని ఫర్నిచర్‌ను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జిల్లా పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్‌లో పెండింగ్ బకాయిలను షాపు యజమానులు తక్షణమే చెల్లించాలన్నారు. వినుకొండలో 10 షాపులు ఉన్నాయని, గతంలో రూ.483500 బకాయిలు ఉన్నాయని, నోటీసుల ద్వారా నేడు సుమారు రూ.2.50లక్షలు వసూలు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 57మండలాలకుగానూ 10 మండలాల్లో 121 షాపులు ఉన్నాయన్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లను పరిశీలించి మొండిబకాయిలను వసూలు చేస్తున్నామన్నారు. ఆయనతోపాటు ఎంపీడీవో పుట్టారెడ్డి, జిల్లా పరిషత్ ఏవో నాగరాజు, సిబ్బంది శ్రీహరి, సురేష్, నవీన్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి గణతంత్ర వేడుకలకు ఎన్‌సీసీ విద్యార్థులు

నరసరావుపేట కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి). రాష్ట్రస్థాయి గణతంత్ర వేడుకలకు పట్టణానికి చెందిన నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. కళాశాలలో ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న కె.హర్షవర్ధన్, కె.వెంకట ప్రవీణ్ రాజు, కె.రాజేష్ ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌బాబు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సీసీ అధికారి మేడికొండ రాజేష్‌బాబు, విద్యార్థులను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునిల్,విభాగాధిపతులు అభినందించారు.

విద్యుత్ శాఖ అధికారుల దాడులు

చిలకలూరిపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సీఆర్‌డీఏ సర్కిల్ విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి.సుబ్రహ్మణ్యం నేతృత్వంలో గుంటూరు టౌన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీ.హెచ్.రమేష్, డీపీఈ అండ్ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని టౌన్ 1 పరిధిలో అన్ని ప్రాంతాలలో 36 బృందాలుగా శుక్రవారం విద్యుత్ దాడులు నిర్వహించారు. అనధికారికంగా అధిక లోడు విద్యుత్ వినియోగించుకుంటున్న 87సర్వీసులకు రు.3.84లక్షలు, గృహ వినియోగం కింద సర్వీస్ తీసుకొని వాణిజ్యానికి వినియోగిస్తున్న నాలుగు సర్వీస్ లకు రూ.70వేలు, అనధికారికంగా విద్యుత్ వినియోగిస్తున్న 5 సర్వీస్‌లకు రూ.55వేలు, వైర్లు వేసి విద్యుత్ వినియోగం చేసుకుంటున్న ఒక సర్వీసుకు రూ.5 వేలు జరిమానా విధించారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి

● ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం
● ప్రత్యేక పూజలు


పట్టాభిరామ స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం

నరసరావుపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో ముక్కోటి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో స్వామి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఇచ్చారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పట్టాభి రామస్వామి దేవాలయం, సీతారామ స్వామి దేవాలయం, పాండురంగ స్వామి దేవాలయం, గీతా మందిరం, పాతూరు, బరంపేట, ప్రకాష్ నగర్, కోటప్పకొండ రోడ్డు, ఎన్‌జీవో కాలనీ, మున్సిపల్ కార్యాలయంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో ముక్కోటి పూజలు ఘనంగా జరిగాయి.

● వినుకొండ: ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని శ్రీనివాసనగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం వేకువజామున ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు రెడ్డి బంగరయ్య, వెంకటరత్నం, కాళ్ల రామకృష్ణ, మేడం రమేష్, అచ్యుతకృష్ణ, పీవి సురేష్, రెడ్డి నగేష్, మహిళా భక్తులు, వలంటీర్లు పాల్గొన్నారు. అదేవిధంగా తిమ్మాయపాలెం పంచాయతీ పరిధిలోని రంగనాయకస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.


వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు

● ఈపూరు: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొండ్రముట్లలో సీతారాములను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు చేశారు. కీర్తనలతో అఖండనామం జపించారు. తొలుత గ్రామ సంకీర్తన నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను ఊరేగించారు.

● రొంపిచర్ల: మండలంలోని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. సంతగుడిపాడు, గోగులపాడులోని వేంకటేశ్వరస్వామి, చంద్రమౌళీశ్వరస్వామి, వడ్లమూడివారిపాలెంలోని వేంకటేశ్వరస్వామి, సీతారామస్వామి, లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనాలను ఏర్పాటు చేశారు. రొంపిచర్లలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

● నరసరావుపేట అర్బన్: మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి సందర్భంగా స్వామి వారు ఉత్తర ద్వారంలో శుక్రవారం దర్శనమిచ్చారు. కల్యాణ వేంకటేశ్వరస్వామికి అర్చకులు చతుర్వేదుల భ్రమర కుమార్‌శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు శంఖుతీర్థం, ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

● నూజెండ్ల: నూజెండ్ల, రవ్వవరం వేంకటేశ్వర జగన్నాథ పీఠం, వీ అప్పాపురం, కమ్మవారిపాలెం, గుర్రపు నాయుడుపాలెం గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి దేవాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు.

ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

● చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

ఈపూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో మినీగోకులం షెడ్డును మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ 2047 నాటికి ఆర్థికాభివృద్ధిలో ఏపీ దేశానికి ఆదర్శ నమూనాగా నిలుస్తుందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అవినీతి, దోపిడి తప్ప సాధించిన ప్రగతి లేదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో పోలవరంలో 5 శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయిన అసమర్థుడు జగన్ అంటూ ఎద్దేవా చేశారు. రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయానికి అనుబంధంగా ఉండే పాడిపరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూతను ఇస్తుందన్నారు. పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు మినీ గోకులాలను నూరుశాతం రాయితీపై నిర్మిస్తుందన్నారు. పల్నాడు జిల్లాలో 715 మినీ గోకులాలు నిర్మిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ ఈవూరి బూసిరెడ్డి, తహసీలార్ నళిని, ఎంపీడీవో కె.ప్రభాకర్, ఏపీవో పుష్పరాజ్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, పార్టీ మండల అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, డీసీ చైర్మన్ గడిపూడి వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

నాదెండ్ల మండలంలో...

నాదెండ్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పారదర్శక పాలన అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని తూబాడు, సాతులూరు గ్రామాల్లో నిర్మించిన నాలుగు గోకులం షెడ్లను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో కలసి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ దూర దృష్టితో ప్రజల కోసం పని చేసే చంద్రబాబు లాంటి నాయకుడు రాష్ట్రానికి దొరకటం వరమన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. గోకులం షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రాయితీ అందిస్తుందన్నారు. కార్యక్రమాల్లో డ్వామా పీడీ సిద్ద లింగమూర్తి, తహసీల్దార్ ఏవీ రమణ, ఎంపీడీవో స్వరూపరాణి, ఎంపీపీ తలతోటి రాణి, సర్పంచి ముసుగు శోభారాణి, జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, పార్టీ నాయకులు బండారుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


కొండ్రముట్లలో మినీ గోకులంను ప్రారంభిస్తున్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

● వినుకొండ: మండలంలోని శివాపురంలో నూతనంగా ఏర్పాటుచేసిన గోకులం షెడ్డులను గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బీరెళ్ళ పెద్ద ఆంజనేయులు, కమతం రామాంజిరెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం నాగేశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● శావల్యాపురం: పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీపథకం ద్వారా మండలంలోని వేల్పూరు, వెలమావారిపాలెం, ఇర్లపాడు, శావల్యాపురం, గుంటుపాలెం గ్రామాల్లో ప్రభుత్వం రాయితీపై మంజూరు చేసిన గోకులం షెడ్లను టీడీపీ నాయకులు, అధికారులు కలసి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ, టీడీపీ మాజీ మండలాధ్యక్షులు యరమాసు కోటేశ్వరరావు, గోరింట్ల హనుమంతరావు, గంటవారిపాలెం డీసీ చైర్మన్ మందలపు వెంకటనారాయణ, గ్రామపార్టీ అధ్యక్షుడు నలమాటి వెంకటేష్, తెలుగుయువత బాలకృష్ణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


తూబాడులో గోకులం షెడ్లను ప్రారంభిస్తున్న కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

● నూజెండ్ల: ఉపాధి హామీ పథకంలో నిర్మించిన మినీ గోకులాలు పాడి రైతులకు ప్రయోజనకరంగా ఉంటాయని జెడ్పీటీసీ జెడ్డా సుబ్బులు అన్నారు. మండల కేంద్రం నూజెండ్ల, వీ అప్పాపురం, జెడ్డావారి పాలెం తదితర గ్రామాల్లో శుక్రవారం మినీ గోకులాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.ఉమాదేవి, లగడపాటి వెంకటరావు, ములకలూరు డీసీ నక్కా బుల్లీశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు గంగినేని ఆంజనేయులు, లగడపాటి సూరిబాబు, నంబుల గురునాథం, గంగినేని బ్రహ్మయ్య, సర్పంచ్‌లు వీర్ల వెంకటస్వామి, దాసరి రవీంద్ర, ఏపీవో ఆంజనేయ రాజు టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● నందెపూడి (యడ్లపాడు): పశు పోషకులకు ప్రోత్సాహంగా మినీ గోకులం పథకం ఉందని నందెపూడి గ్రామ సర్పంచి మద్దినీడి రామకృష్ణ అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.2.30 లక్షలతో గ్రామానికి చెందిన రైతు అత్తోట వెంకట్రావు నిర్మించిన గోకులం షెడ్లను శుక్రవారం ఎంపీడీవో హేమలత దేవితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ ఈజీఎస్ టీఏ మాధవి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మూగచింతలపాలెం శివారు గంగులపాలెంలో మాదినేని మల్లేశ్వరి నిర్మించిన మినీ గోకులాలను ఎంపీడీవో పీ సీతారామయ్య, టీడీపీ రాష్ట్ర రైతు కార్యదర్శి పెమ్మసాని నాగేశ్వరరావు శుక్రవారం గోకుళం షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఉపాధి నిధులతో నిర్మించిన గోకులం షోడ్డును ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో జరపల గోవిందునాయక్, బారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఏపీవో లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శులు కే శ్రీను, లక్ష్మా నాయక్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

31న ఏనుగుపాలెం రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ

వినుకొండ టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏనుగుపాలెంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో ఈ నెల 31వ తేదీన విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. గ్రామస్థులంగా ఐక్యంగా కోటి రూపాయల ఖర్చుతో ఈ దేవాలయాన్ని నిర్మించారు. గతంలో ఈ గ్రామంలో వర్గవైషమ్యాలతో ఘర్షణ వాతావరణం ఉండేది. గ్రామస్థులు నేడు ఐక్యంగా గ్రామ అభివృద్ధికి ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.


గ్రామస్థులు ఐక్యంగా నిర్మించుకున్న రామాలయం

సర్వీస్ నిబంధనలలో ప్రధానోపాధ్యాయులకు న్యాయం జరగాలి

● ఏపీ హెచ్‌ఎంల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ

నరసరావుపేట టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సర్వీస్ నిబంధనలలో ప్రధానోపాధ్యాయులకు న్యాయం జరగటానికి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని నిర్ణయించామని ఏపీ హెచ్‌ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు పీ వెంకటరమణ అన్నారు. శుక్రవారం నరసరావుపేటలోని మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో పల్నాడు జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీ వెంకటరమణ మాట్లాడుతూ జరగబోయే బదిలీలలో న్యాయం జరగాలని, సర్వీస్ పాయింట్ల మీద, వివిధ క్యాటగిరి మీద వినతులు అందజేశామన్నారు. పదోన్నతులలో జరిగిన నష్టాలను సరిచేయడం కోసం సర్వీసు రూల్స్ పునరుద్ధరించాలన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంను బట్టి ఉద్యమిస్తామన్నారు. అనంతరం రిటైర్ అయిన హెచ్‌ఎంలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా జనరల్ సెక్రటరీ బీ పేరిరెడ్డి, పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డి, గౌరవ అధ్యక్షుడు బీఎం సుభాని, జిల్లా జనరల్ సెక్రటరీ ఆర్ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

యడ్లపాడు ఆర్ఐగా సుబ్బారావు

యడ్లపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు మండల తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ముప్పాళ్ల సుబ్బారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వట్టిచెరుకూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు ఆర్ఐగా వచ్చారు. సాంకేతిక కారణాలతో మూడు నెలలుగా ఆయన బాధ్యతలు స్వీకరించలేదు. దీంతో సొలస వీఆర్వో జయరాజు ఇప్పటివరకు యడ్లపాడు ఇన్‌చార్జి ఆర్ఐగా వ్యవహరించారు.

సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై ఆర్డీవో విచారణ

శావల్యాపురం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): శావల్యాపురం రెవెన్యూ కార్యాలయంలో ప్రతి పనికి అర్జీదారుల నుంచి అధికారులు నగదు వసూలు చేస్తున్నారని ఇటీవల వచ్చిన ఆరోపణలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నరసరావుపేట ఆర్డీవో మధులత స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బాధితులను విచారించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకొంటే తహసీల్దార్ తన వద్ద రూ.1000 తీసుకొని సర్టిఫికెట్ ఇచ్చారని మండలంలోని మతుకుమల్లి గ్రామానికి చెందిన ముండ్రు పేరమ్మ ఆర్డీవోతో చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు. మతుకుమల్లి మీసేవ నిర్వాహకుడు గట్టుపల్లి మహేష్ ఫ్యామిలీమెంబర్‌కు దరఖాకాస్తు చేసినందుకు రూ.450 తీసుకొన్నాడని, తనకు రూ.2500 ఇస్తే తహసీల్దార్ కార్యాలయంలో సర్టిఫికెట్ ఇప్పిస్తానన్నాడని, ఎందుకని అడిగితే తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి తలా కొంత ఇస్తేనే సర్టిఫికెట్ ఇస్తారని చెప్పడంతో దానికి తాను అంగీకరించలేదని ఆర్డీవోకి చెప్పారు. దాంతో ఆర్డీవో మీసేవ నిర్వాహకుడు మహేష్‌ని తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించారు. ఆర్డీవో అతనిపై ఆగ్రహం వ్యక్తం చేసి మీసేవ కేంద్రంపై మరోసారి ఫిర్యాదులు వస్తే లైసెన్స్‌ను రద్దు చేస్తానని హెచ్చరించారు. అనంతరం గుంటుపాలెం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అన్నవరపు నరేంద్ర ఆర్డీవోను కలిసి రెవెన్యూ సిబ్బంది తీరుపై ఫిర్యాదు చేశారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు పంపించి తదుపరి చర్యలు తీసుకొంటామని ఆర్డీవో తెలిపారు.

13వ అదనపు జిల్లా కోర్టు ఏజీపీగా సీతారామాంజనేయులు బాధ్యతల స్వీకారం

నరసరావుపేట లీగల్, జనవరి 10, నరసరావుపేట 13వ అదనపు జిల్లా కోర్టు అడిషనల్ గవర్నమెంట్ లీడర్‌గా కే సీతారామాంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను 13వ అదనపు జిల్లా స్పెషల్ కోర్టు ఏపీపీ డి.మల్లారెడ్డి, న్యాయవాదులు చక్రపాణి, సురేష్‌బాబు, ఉదయశ్రీ రాజు, డి.చిన్నపరెడ్డి తదితరులు అభినందించారు.

నేటి నుంచి డాక్టర్ జాష్టి రంగారావు సేవా ప్రస్థాన స్వర్ణోత్సవాలు

చిలకలూరిపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అసిస్ట్ సంస్థ ఆవరణలో శని, ఆదివారాలలో అసిస్ట్ సంస్థ ఆపరేషనల్ డైరెక్టర్ డాక్టర్ జాష్టి రంగారావు సేవా ప్రస్థాన స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు రవి వడ్లమాని శుక్రవారం తెలిపారు. డాక్టర్ రంగారావు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని తొమ్మిది జిల్లాల పరిధిలో ఉన్న వెయ్యి గ్రామాలలో వివిధ రకాల సేవలను అసిస్ట్ సంస్థ ద్వారా అందించారన్నారు. గ్రామీణ నివాస అభివృద్ధి, పర్యావరణ సమతుల్యం, గ్రామీణుల స్పందన అనే అంశాలపై సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, ముత్తినేని వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు.

జిల్లాలో జూద క్రీడలు నిషేధం: ఎస్పీ కంచి శ్రీనివాసరావు

నరసరావుపేట లీగల్, జనవరి 10: సంక్రాంతి సందర్భంగా ఎటువంటి జూద క్రీడలు నిర్వహించకూడదని, ప్రోత్సహించవద్దని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. కోడిపందాలు, జూదం, గుండాటలు ఇతర నిషేధిత ఆటలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి పోలీస్ సిబ్బంది వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో సంక్రాంతి పండుగ రోజుల్లో కోడిపందాలకు బరులు ఇచ్చిన, పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో కోడిపందాలు, పేకాటలు నిర్వహించిన, ఆడిన వారిపై జిల్లా వ్యాప్తంగా కౌన్సిలింగ్ బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ప్రజలు కోడిపందాలపై ఇతర నిషేధిత ఆటలపై సమాచారం ఉంటే వెంటనే 112కు సమాచారం అందించాలన్నారు. నిర్మానుష్య ప్రదేశాలలో నిషేధిత ఆటలు నిర్వహించడానికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో డ్రోన్ల సాయంతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

క్రీడా, సాంస్కృతిక పోటీల్లో రాణించాలి: జీవీ

వినుకొండ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగిరెడ్డి సమీపంలోగల నిర్మలా పాఠశాల్లో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుతోపాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొని విద్యార్థులు వేసిన ముగ్గులను తిలకించి అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లగడపాటి వెంకటరావు, జాని, పత్తి పూర్ణ, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి నిశంకర శ్రీనివాసరావు, జగ్గారావు, గోరంట్ల హనుమంతరావు, జానిమాస్టారు, సిస్టర్లు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు

చిలకలూరిపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): హోమ్ ట్రయాంగిల్ సంస్థ, మెప్మా అందిస్తున్న స్వయం ఉపాధి శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా, హోమ్ ట్రయాంగిల్ సంస్థ నిర్వహించిన మెప్మా బజార్‌ను ప్రారంభించారు. అనంతరం నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పొదుపు సంఘాల్లోని మహిళలను భాగస్వాముల్ని చేస్తూ, హోమ్ ట్రయాంగిల్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన అందరికీ పని కల్పించే ఈ వినూత్న విధానాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మూడు నెలల పాటు కార్పెంటర్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, ఏసి, రిఫ్రిజిరేటర్, గీజర్ రిపేర్, బ్యూటీషియన్ విభాగాలలో మహిళలు, యువతకు శిక్షణ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు, మెప్మా సిబ్బంది, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి పాల్గొన్నారు.


తహసీల్దార్ వేణుగోపాలరావుకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులు

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

● సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

నరసరావుపేట టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో రెండు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాల పట్టాలు పేదలు అందరికీ ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి తహసీల్దార్ కె. వేణుగోపాలరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు నెలల్లో అంగీకరించకపోతే ఇళ్ళ స్థలాల, పక్కా ఇళ్ల సాధన కమిటీతో ఉద్యమానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో న్యాయవాది సీహెచ్ ప్రతాప్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు వినుకొండ సీపీఐ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలతోపాటు నివాస ప్రాంతాలకు పట్టాలు పంపిణీ చేయాలంటూ శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతివరప్రసాద్, కార్యక్రమంలో వి.రాము, బి.శ్రీనివాసరావు, పఠాన్ లాల్‌ఖాన్, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


సంక్రాంతి సంబరాలలో విద్యార్థులతో చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య తదితరులు

కే-రిడ్జి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

నరసరావుపేట టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక నరసరావుపేటలోని కే-రిడ్జి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గంగిరెద్దుల ఆటలు, చిన్నారులకు భోగిపళ్ళు, మహిళ కోలాటం, భోగి మంటలు, నృత్య ప్రదర్శనలు, కోళ్ల పందేలు పల్లె వాతావరణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు గాలిపటాలు ఎగరవేశారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య భోగి మంటలతో ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బర్నబాస్, క్యాంపస్ ఇన్‌చార్జి కోట బాపూజీ, అకాడమిక్ కో ఆర్డినేటర్ హేమంత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్ : ఎంఏఎం గ్రూపు విద్యాసంస్థలలో శుక్రవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రసాదరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● నాదెండ్ల: మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కనపర్రు గ్రామ పరిధిలో గల బుక్కాపురం రోడ్డు పక్కన ఉన్న ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు పతంగి శ్రీనివాసరావు సాయంతో చీరలు అందజేశారు. దివ్యాంగురాలైన విద్యార్థినికి బాల రామిరెడ్డి, అనూరాధ దంపతులు ట్రై సైకిల్ అందజేశారు. అదేవిధంగా మరో కుటుంబానికి వీరారెడ్డి, ఉమా మహేశ్వర్ దంపతులు ఆర్థికసాయం అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈవో కృష్ణారెడ్డి, హెచ్‌ఎం రాజ్యలక్ష్మి, యశోద, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా ఈతరం బాల భారతీ పాఠశాలలో డైరెక్టర్ జంపని వసంతరావు ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు.

● చిలకలూరిపేట: పట్టణంలోని గ్రీన్ వ్యాలీ స్కూలులో డైరెక్టర్ పి.ఉదయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. బొమ్మల కొలువు, సంక్రాంతి పొంగళ్ళు, భోగి మంటల మధ్య విద్యార్థులు సంప్రదాయ నృత్యాలతో అలరించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ప్రిన్సిపాల్ హేమ, ఇన్ చార్జి కె.విశ్వనాథ్ పాల్గొన్నారు. సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్లో కూడా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గులతో స్కూలు మైదానాన్ని విద్యార్థులు పోటాపోటీగా అలంకరించారు.